


# విజయభాను

హైదరాబాద్, శుక్రవారం 18-08-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 337 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## నగరంలో ఏడాదిలో లక్ష ఇళ్లు పూర్తి

### కుత్బుల్లాపూర్ పర్యటనలో మంత్రి కేటీఆర్



దుండిగల్ : రాష్ట్రంలో అర్హులందరికీ ఇళ్లు నిర్మించేంత వరకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. నగరంలో చేపట్టనున్న లక్ష రెండు పడక గదుల ఇళ్లను ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని కొంపల్లి, డి.పోచంపల్లి, షాపూర్ నగర్‌లలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మూడు చోట్లా ప్రసంగించారు. కార్వాన్‌లో ఒకే ప్రాంతంలో 1200 ఇళ్లను ఖాళీ చేయడానికి స్థానికులు సహకరించారని వారికి సకాలంలో ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. నగరంలో కొందరు సహకరించకపోవడం వల్ల శివారు ప్రాంతమైన డి.పోచంపల్లి, బౌరంపేటలలో రెండు పడక గదుల ఇళ్లను నిర్మించాల్సి వచ్చిందన్నారు. గతంలో కేటాయించిన అసైన్డ్ భూములును తిరిగి స్వాధీనం చేసుకొని ఇళ్లను నిర్మించే పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలోనే బౌరంపేటలో అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉభయతారకంగా సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎంవీ.రెడ్డికి సూచించారు. నియోజకవర్గంలో 58, 59 జీవోల ద్వారా ఇప్పటివరకు 25 వేల వరకు పట్టాలను పంపిణీ చేశామని, మరికొన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని ఎంపీ మల్లారెడ్డి ఈసందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సూరారం, జీడిమెట్ల ప్రాంతాలలో కార్మికులు, నిరుపేదలు అధికంగా ఉన్న దృష్ట్యా మరికొంతమందికి పట్టాలు పంపిణీ జరిగేలా కలెక్టర్ పరిశీలన చేయాలన్నారు. షాపూర్‌నగర్‌లో రిజర్వాయర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జలమండలి ఎండీ దానకిషోర్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్‌లో రూ.220 కోట్ల వ్యయంతో చేపట్టిన 6 రిజర్వాయర్లలో షాపూర్‌నగర్‌లోని రిజర్వాయర్ పూర్తికాగా మరో ఐదు 90 శాతం మేర పూర్తయ్యాయని రెండు నెలల్లో అన్నీ పూర్తవుతాయన్నారు. వర్షాకాలంలో పైపులైన్లు ఏర్పాటు చేయొద్దని జీహెచ్‌ఎంసీ సూచించడంతో రెండు నెలలుగా పనులు నిలిచిపోయాయన్నారు. నగరంలో మొత్తం 58 రిజర్వాయర్లకు గాను 20 రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయిందని, 38 నిర్మాణం దశలో ఉన్నాయని తెలిపారు. మిషన్ భగీరథ పనులు డిసెంబరు 2018 వరకు పూర్తిచేయాల్సి ఉందని అయితే డిసెంబరు 2017 లోగానే పూర్తిచేసి నగరంలోని 35 లక్షల జనాభాకు మంచినీరు అందిస్తామన్నారు.

### లాలూ కుమార్తెకు

## ఐటీశాఖ సమన్లు



దిల్లీ: రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి దెబ్బమీద దెబ్బ తగులుతోంది. బినామీల పేరిట అక్రమాస్తులు కూడబెట్టారన్న ఆరోపణలు ఎదుర్కొం టున్న నేపథ్యంలో తాజాగా ఆదాయ పన్ను శాఖ సమన్లు జారీచేసింది. లాలూ కుమార్తె మీసా భారతి, అమె భర్త శైలేష్ కుమార్‌లు వచ్చే లోగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసి అక్రమాస్తులు కూడబెట్టిన వ్యవహారంలో మీసా, ఆమె భర్త శైలేష్‌లపై క్రిమినల్ కేసులు నమోదుచేసే అవకాశం ఉన్నట్టు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా లాలూ సతీమణి, మాజీ సీఎం రబ్రీదేవి, లాలూ కుమారుడు, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ పైనా కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. మీసా, ఆమె భర్త శైలేష్‌పై క్రిమినల్ కేసులు నమోదుచేసి విచారించనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

## ఆర్‌ఎస్ఎస్‌పై రాహుల్ ఫైర్



న్యూఢిల్లీ : ఆర్‌ఎస్ఎస్‌పై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ పదునైన విమర్శలు చేశారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరమే ఆర్‌ఎస్ఎస్ జాతీయ జెండాను ఆమోదించిందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఆర్‌ఎస్ఎస్‌కు, కాంగ్రెస్ మధ్య సైద్ధాంతిక వైరుధ్యాలున్నాయని చెప్పారు.దళితులు, బీసీల పట్ల ఆర్‌ఎస్ఎస్ వివక్ష


తరువాయి 2లో


## ప్రజల్లో మార్పుతోనే అవినీతి అంతం

### మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ




హైదరాబాద్ : చట్టాలు ఎన్ని ఉన్నా ప్రజలు, సమాజంలో మార్పు ద్వారానే దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి అంతం సాధ్యమౌతుందని మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అవినీతీ పట్ల అవగాహన కల్పించేందుకు యూత్ ఫర్ యాంటీ కరెప్షన్ (యాక్) సంస్థ ఆధ్వర్యంలో కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి, లంచగొండితనాన్ని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అందుబాటులో ఉన్న చట్టాలపై కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. నార్వే, స్వీడన్, ఫిన్‌ల్యాండ్, సింగపూర్ వంటి దేశాల్లో అవినీతి చాలా తక్కువని, అక్కడి విలువలతో కూడిన విద్య ఉండటం వల్లే


తరువాయి 2లో


## ఉత్తర కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. కొనసాగుతున్న కాల్పులు



శ్రీనగర్: నియంత్రణ రేఖ పొడవునా భద్రతాదళాలకు, మిలిటెంట్లకు మధ్య పెద్ద ఎత్తున కాల్పులు చోటుచేసు కున్నాయి. ఉత్తర కశ్మీర్‌లోని గురెజ్ సెక్టార్‌లో ఈరోజు నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

బందిపొరా జిల్లాలో ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు భద్రతా దళాలకు సమాచారం అందినట్టు ఓ సైనికాధికారి వెల్లడించారు. గురెజ్ సెక్టార్‌లోని భీమ్ నల్లా వద్ద గాలింపు చేపడుతుండగా భద్రతా దళాలపైకి మిలిటెంట్లు కాల్పులు జరిపినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉగ్రవాదులను నిలువరించేందుకు సైనికులు కాల్పులు కొనసాగిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

## నగరంలో 2 లక్షలకు పైగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

హైదరాబాద్: నగరంలో 2 లక్షలకు పై చిలుకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయబోతున్నట్లు రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నారు. మట్టి వినాయకులపై జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్శేగా ఎకో ఫ్రెండ్లీ గణేశ్ స్టాళ్లను మంత్రి ప్రారంభించారు. శిల్ప కళా వేదికలో 14 స్టాళ్లను జీహెచ్‌ఎంసీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి మహేందర్ రెడ్డి, మేయర్ రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఈ సందర్శేగా మాట్లాడిన మంత్రి కేటీఆర్... హైదరాబాద్ లో గతంలో ఎన్నో చెరువులు, కొలనులు ఉండేవన్నారు. కాలుష్యానికి దూరంగా ఆది దేవుడి పండుగ జరుపుకుందామన్నారు. మార్పు అనేది చిన్నప్పుడే మొదలవ్వాలన్నారు. హైదరాబాద్ మహా నగర జనాభా కోటి దాటిందని చెప్పారు. కాలుష్య నివారణ కోసం 25 గణేశ్ నిమజ్జన ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.




ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ఏర్పాటును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆయన తెలియజేశారు. మట్టి గణపతి విగ్రహాలను జీహెచ్‌ఎంసీ పంపిణీ చేస్తున్నదన్నారు. ఒక్క హైదరాబాద్ లోనే 2 లక్షల కు పైగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయబోతున్నట్లు ప్రకటించారు.

### టేకిట్-ఈజీ



మా పశువులకు ఆధార్ కార్డ్ వచ్చేసింది...
ఇంక రావల్సింది నాకే !!

## అభిమానిపై చేయి చేసుకున్న బాలకృష్ణ !



నంద్యాల: సినీనటుడు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వివాదంలో చిక్కుకున్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయన వివాదాస్పద రీతిలో వార్తల్లోకి వచ్చారు. దగ్గరకు వచ్చిన ఒక అభిమానిని చాచి కొట్టిన బాలయ్య, అందుకు సంబంధించి విమర్శలను ఎదుర్కొన్నారు. ఆ సంగతలా ఉంటే.. నంద్యాల్లో బాల్కృష్ణ రోడ్ షోకు వచ్చిన వారికి డబ్బులు పంచిన వైనం ఫొటోలకు ఎక్కింది. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో బుధవారం రోజున బాలయ్య తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి తరపున ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. నంద్యాల్లో రోడ్ షో నిర్వహించి బాలయ్య టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేశారు. అదే సమయంలో బాలయ్య వాహనం మీద నుంచి నోట్లు పంచారు. ఆ నోట్ల కోసం రోడ్ షో కు హాజరైన వారు ఎగబడ్డారు. బాలయ్య ఏ ఉద్దేశంతో ఈ నోట్లను పంచినా.. ఎన్నికల ప్రచారానికి వెళ్లి ఇలా డబ్బును పంచడం నేరమే అవుతుంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో, ప్రచారం చేస్తున్న వాహనం మీద నుంచి ఒక ప్రజాప్రతినిధి ఇలా డబ్బులు ఇవ్వడం ప్రలోభ పెట్టడమే అవుతుందని ప్రత్యర్థి వర్గాలు అంటున్నాయి. ఈ విషయంలో బాలయ్యపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల వేళ ఇలా నోట్లను పంచుతూ ఫొటోలకు చిక్కడం వివాదాస్పదమైన అంశమే. మరి ఈ విషయంలో ఈసీ ఎలా స్పందిస్తుందో!




# సముద్ర జలాల్లోకి రెండు గస్తీ ఓడల ప్రవేశం



చెన్నై : నూతనంగా నిర్మితమైన రెండు 'ఇంటర్ సెప్టర్ ఓడ'లను బంగాళా ఖాతంలోకి లాంఛనంగా ప్రవేశపెట్టారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీ-433, సీ-434 అనే పేరుగల వీటిని ఎల్ అండ్ టీ షిప్ బిల్డింగ్ సంస్థ తయారు చేసింది. గత జూన్ ఏడో తేదీన ప్రయోగాత్మకంగా వీటిని పరీక్షించినట్టు పేర్కొన్నారు. 36 ఐబీస్ ప్రాజెక్టులో భాగంగా 'ఎంఓడీ, ఎల్ అండ్ టీ సంస్థల' మధ్య కుదిరిన ఒప్పందం మేరకు నిర్మించినట్టు తెలిపారు. ఈ రెండు ఓడలు పశ్చిమ తీరంలోని మురుద్ జంగిరావోన్ ప్రాంతాల్లో రాత్రింబవళ్లు గస్తీ కాస్తాయన్నారు. ఉగ్రవాదులు, స్మగ్లర్ల చొరబాట్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు మత్స్యకారులకు రక్షణ కల్పిస్తాయని తెలిపారు. ఓడలను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతోపాటు నాణ్యతతో కూడిన సామగ్రితో రూపొందించినట్టు వివరించారు. జలాల్లో దీని జీవన కాలం 15 సంవత్సరాలకు పైగానే ఉంటుందన్నారు. ఇవి 40 నాటికల్ మైళ్ల వేగంతో నడుస్తాయని చెప్పారు. ఒక్కొక్క ఓడలో 12 మంది నావికాదళంతోపాటు ఒక ఉన్నతాధికారి, ఇద్దరు సబార్డినేట్ అధికారులు ఉంటారని వివరించారు.

### రెవెన్యూ ఉద్యోగుల సంఘం

## పెన్‌డౌన్ ఆందోళన

బరగఢ్ : బరగఢ్ జిల్లా రెవెన్యూ ఉద్యోగులు నుంచి పెన్‌డౌన్ ఆందోళన ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం 7వ వేతన కమిషన్ అమలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. అమలుకు జూన్ 15 చివరి తేదీ అయినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఫిట్‌మెంట్ కమిటీ కూడా నివేదిక ఇచ్చిందన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. క్లర్క్ పోస్టులకు డిగ్రీ మరియు కంప్యూటర్ శిక్షణ ఉన్న వారినీ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లు ఒప్పుకునే వరకు నిరవధికంగా పెన్‌డౌన్ ఆందోళన సాగుతుంద న్నారు. జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు టిలుసాహు అధ్యక్షతన జరిగిన ఆందోళనకు పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు బరగఢ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఆందోళన నిర్వహించారు. బరగఢ్ ఎమ్మెల్యే దేబేష్ ఆచార్య, కాంగ్రెస్ నేత సాధుచరణ్ నేపాక్ తదితరులు ఉద్యోగులను కలసి సమస్యలపై చర్చించారు. జిల్లా లోని అన్ని సమితి కేంద్రాల్లో ఆందో ళనలు జరి గాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### కట్టుదిట్టంగా 'నో హెల్మెట్- నో పెట్రోలు'

బ్రహ్మపుర : అంతకంతకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణాలు ధరించేలా 'నో హెల్మెట్- నో పెట్రోలు' కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా ప్రారంభించారు. నగరంలోని వివిధ పెట్రోలు బంకులకు చమురు కోసం శిరణాస్త్రాలు ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహన చోదకులకు బంకుల నిర్వాహకులు చమురు పోయలేదు. మరోవైపు ఈ కార్యక్రమంపై గంజాం జిల్లా యంత్రాంగం ముమ్మర ప్రచారం చేయడంతో ఎక్కువమంది వాహన చోదకులు బంకుల్లో చమురు నింపుకునేందుకు శిరస్త్రాణాలు ధరించి రావడం కనిపించింది. గంజాం జిల్లా పెట్రోలు బంకుల యజమానుల సంఘం ప్రతినిధులు కూడా వివిధ బంకుల్లో ఆకస్మికంగా తనిఖీలు ప్రారంభించారు. బంకుల్లో శిరస్త్రాణం ధరించని ద్విచక్ర వాహన చోదకులకు ఎక్కడైనా చమురు పోస్తే ఆ బంకుల నిర్వాహకులకు రూ.5 వేల జరిమానా విధించాలని నిర?యించామని సంఘం ప్రతినిధులు తెలిపారు. మరోవైపు బ్రహ్మపుర నగరంలో శిరస్త్రాణాలు విక్రయించే దుకాణాల్లో కొనుగోలుదారుల రద్దీ ఎక్కువగా కనిపించింది.

## 'ఏకలవ్య' విద్యార్థుల ఆందోళన



సిమిలిగుడ : విద్యా వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పాటు శాశ్వత ఉపాధ్యాయులను నియమించకపోవడంపై పుంగార్ ఏకలవ్య ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగి తరగతులను బహిష్కరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాఠశాల భవనానికి తాళం వేశారు. ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 2000 సంవత్సరంలో సిమిలిగుడ సమితి పుంగార్‌లో ఏకలవ్య ఆదర్శ పాఠశాలను నిర్మించారు. అయితే ప్రభుత్వం మంచి భవనాలు, సదుపాయాలు సమకూర్చినా ఉపాధ్యాయుల విషయంలో శ్రద్ధ చూపలేదు. ఆదర్శ పాఠశాలలో శాశ్వత ఉపాధ్యాయులు నియామకం జరగలేదు. కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించడంతో బోధన సక్రమంగా సాగడం లేదు. దాంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయులు లేక ఆదర్శం నీరుగారుతోందని ఆరోపించారు. పుం గార్‌లో ఉదయం 9 గంటల నుంచి వందలాది మంది విద్యార్థులు తరగతులు బహిష్కరించి తాళం వేశారు. బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

మూడు గంటల ఆందోళన అనంతరం ప్రిన్సిపల్ గౌరిప్రసాద్‌నాయక్ జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు విద్యార్థులకు నచ్చజెప్పి నెల రోజులు గడువు కోరారు. దాంతో ఉపాధ్యాయుల నియామకంపై వినతిపత్రాన్ని నాయక్‌కు అందజేశారు. అనంతరం ఆందోళనను విరమించుకున్నారు.

## ఘనంగా జేసీఐ రజతోత్సవాలు


బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: జేసీఐ బ్రహ్మపుర లేడీస్ క్లబ్ రజతోత్సవాలు, చార్టర్‌నైట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ధర్మనగర్‌లో శుభం సెలబ్రేషన్స్ హాల్లో నిర్వహించిన ఈ ఉత్సవాలు వివిధ నృత్య రూపకాలు, ప్రదర్శనలు, చైతన్య కార్యక్రమాలు సరదా ఆటపాటలతో కొనసాగాయి. ఇందులో అతిథులుగా పోలీసు అధికారి ఠాకూర్‌ప్రసాద్ పాత్ర్, డిప్యూటీ సబ్ కలెక్టర్ ప్రజ్ఞమిత ప్రియదర్శి పాల్గొన్నారు. ఈ సందరర్భంగా పాత్ర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఇకపై పక్కాగా ఉంటాయని, వీటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు.

అనంతరం 1992 నుంచి 2017 వరకు క్లబ్ అధ్యక్షులుగా ఉంటూ సేవలం దించిన మాజీ అధ్యక్షురాళ్లకు సత్కరించి, జ్ఞాపిక లతోపాటు మొక్కలను అందజేశారు. ఇతర సంస్థల సేవా సభ్యులను కూడా సత్కరించారు.

## 26న నువాఖాయి పండుగ

బరగఢ్ : పశ్చిమ ఒడిశా ప్రజల ప్రసిద్ధ పండుగ నువాఖాయిని ఈనెల 26వ తేదీన నిర్వహించడానికి పురోహితులు నిర్ణయించారు. సంబల్‌పూర్ శ్యామలేశ్వరీ ఆలయంలో నిర్వహించిన పురోహితుల సభలో ఈ మేరకు నిర్ణయించారు. ఆ రోజు ఉదయం 9.05 గంటల నుంచి 9.15లోపు ఇష్టదేవతల ఆలయాల్లో నువాన్నం నైవేద్యం సమర్పించి పండగ చేసుకోవచ్చున్నారు. పశ్చిమ ఒడిశాలోని 11 జిల్లాల్లో ఒకే సమయంలో పండుగ జరుపుకోవాలన్నారు. 11 జిల్లాలకు చెందిన పురోహితులు హాజరయ్యారు.

## తపాలా బిళ్లల ప్రదర్శన



చెన్నై : నగరంలోని అన్నాసాలై (మౌంట్ రోడ్డు) ప్రధాన తపాలా కార్యాల యంలోని 'ఎలక్ట్రిక్ థియేటర్ హాలు'లో తపాలా బిళ్లల ప్రదర్శనను ప్రారంభించారు. నిత్యం సందర్శించేందుకు వీలుగా దీన్ని ఏర్పాటు చేసి నట్టు అధికారులు పేర్కొ న్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతల బొమ్మలు కూడా కొలువు దీర్చామన్నారు. 'జాతీయోద్యమం- స్వాతంత్ర్య భారతం' పేరిట దీన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. చెన్నై నగర ప్రాంతీయ పోస్ట్‌మాస్టర్ జనరల్ ఆర్.ఆనంద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి నెలా కొత్త తపాలా బిళ్లలను అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించేందుకు తమ సిబ్బందిలోని ఇద్దరికి ప్రత్యే కంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. రానున్న నాలుగు నెలల్లో వంద పాఠశాలల విద్యార్థులు రానున్నారని వెల్లడించారు. 1947 నుంచి ఏర్పాటు చేసిన తపాలా బిళ్లలతోపాటు స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతల బొమ్మలను చూసి సందర్శకులు ఆనందం వ్యక్తం చేశారు. 'సౌత్ ఇండియా ఫిలటెలిస్ట్ అసోసియేషన్' (ఎస్ఐపీఏ)కు చెందిన నలుగురు సభ్యులు సేకరిం చిన 7 వేల తపాలా బిళ్లలు ఆకట్టుకుంటున్నాయి. ఇందులో మహాత్మాగాంధీ బొమ్మతో కూడిన బిళ్లలు ఉన్నాయని, వీటిని స్విట్జర్లాండులో ముద్రించారని అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. 93 దేశాలకు చెందిన బిళ్లలున్నప్పటికీ గాంధీ బొమ్మతో కూడినవే అధికమని పేర్కొన్నారు.

### 'ప్రసంగం ప్రసారానికి నిరాకరణ సరికాదు'

చెన్నై : త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ స్వాతంత్ర్య దిన ప్రసంగాన్ని దూరదర్శన్‌లో ప్రసారం చేసేందుకు నిరాకరించడాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జి. రామకృష్ణన్ తప్పుబట్టారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు జెండా ఎగురవేసి ప్రసంగించారు. మాణిక్ సర్కార్ ప్రసంగాన్ని ప్రసారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో సంస్థలు నిరాకరించటంతో వివాదం చెలరేగింది. దీని గురించి రామకృష్ణన్ విడుదల చేసిన ప్రకటనలో... అక్కడి ముఖ్యమంత్రి అవినీతి రహితుడిగా మంచి పేరు సంపాదించారని తెలిపారు. అలాంటి వ్యక్తి స్వాతంత్ర్య దిన ప్రసంగాన్ని ప్రసారం చేసేందుకు నిరాకరించడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలను భాజపా వినియోగించుకుంటోందని ఆయన ఆరోపించారు.

# వినూత్న ఆలోచనతో రైతుకు రాబడి

సిరుగుప్ప : బళ్లారి జిల్లాలో ఏ రైతును పలకరించినా నిస్తేజం..నిరాశే! వరుస కరవుతో పంటలు పండక, ఆదాయమార్గం లేకపోతే తట్టుకోవడం ఎవరికైనా కష్టమే. కాని సమస్య ఎదురైనపుడే ధైర్యంగా నిలబడి నవ్యాలోచన చేస్తే పరిష్కార మార్గం కూడా దొరుకుతుందని నిరూపించారు జగన్‌మోహనరావు అనే ఓ కృషీవలుడు. తుంగభద్ర శివారు ఆయకట్టులో సిరుగుప్ప తాలూకా ఉంది. ఇక్కడికి కాలువ నీరు సక్రమంగా రావడం గగనమే. ప్రక ృతి వనరులను ఎలా వినియోగించుకోవాలో అర్థం చేసుకున్న ఆయన తొలుత భూమితల్లిని సారవంతంగా ఉంచాలని సంకల్పించారు. తక్కువ నీటి వినియోగం, సేంద్రియ ఎరువుతో పంటలు సాగుచేస్తే దిగుబడి రావడమే గాక, భావితరాలకు కూడా సారవంతమైన భూమిని అందివ్వాలన్నది ఆయన ఆశయం. ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులను కూడా పండించగలమని వంకాయలపాటి జగన్‌మోహనరావు అన్నారు. సాగు భూమి ఉన్నా నీరు లేకపోవడంతో రెండేళ్లుగా పంటలు వేయలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. సాగులో గడ్డు పరిస్థితులు ఎదురైనా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉన్న కొద్దిపాటి నీటి వనరులను సద్వినియోగ పరచుకున్నారు. 40 సంవత్సరాల అనుభవంతోపాటు శాస్త్రవేత్తల మార్గదర్శనంతో వివిధ రకాల పంటలు సాగు చేస్తూ రైతు ఉనికిని నిలబెట్టారు. తనను నమ్ముకున్న వ్యవసాయ కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించగలిగారు. అదనులో వర్షాలు కురిస్తే వరి పంట సాగు చేద్దామని అనుకున్నారు. కాని వర్షాలు రాకపోవడంతో తనకున్న 25 ఎకరాల భూమిలో వ్యవసాయ శాఖ అందించిన జీలుగ, పిల్లిపెసర విత్తనాలు వేశారు. జూన్ మొదటి వారంలో కురిసిన కొద్దిపాటి వర్షపు చినుకులకు ఎకరానికి రూ.1500లు పెట్టుబడిగా పెట్టి జీలుగ, పిల్లిపెసర వేశారు. 70 రోజులలో ఇది ఏపుగా పెరిగింది. వర్షాలు లేక కాల్వలకు నీరు విడుదల చేయకపోవడంతో, వరిలో ఎరువుగా వేయాలనుకున్న జీలుగ, పిల్లిపెసర పంటను గొర్రెల యజమానులకు ఎకరా రూ.4 వేల చొప్పున విక్రయించారు. మొక్కకు ఉన్న ఆకులు మాత్రమే గొర్రెల మంద తిని మోడులను అలానే వదిలేస్తాయి. మోడుల ద్వారా భూమికి అవసరమైన నత్రజని సేంద్రియ ఎరువు లభిస్తుందని జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఖర్చులు పోను ఎకరానికి రూ.2,500ల వంతున మొత్తం 25 ఎకరాలకు రూ.60 వేలు మిగులుతుందని పేర్కొన్నారు. వేసవిలోను నీరు లేకపోవడంతో పెసర, మినుము, కూరగాయలు, ఆకుకూరలు పండించి కొద్దిపాటి ఆర్థిక తోడ్పాటుతోపాటు పది మంది కూలీలకు ఉపాధి కల్పించగలిగినట్లు జగన్‌మోహనరావు తెలిపారు. ఉన్న భూమిలో రెండు ఎకరాల చెరువును తవ్వించి చెరువు గట్టుపై మామిడి, కొబ్బరి, అరటి, సపోటా, ఈత తదితర 18 రకాల పండ్ల మొక్కలను పెంచుతున్నారు. చేను గట్లపైన కొబ్బరి మొక్కలు పెంచి పర్యావరణ సంరక్షణతోపాటు కూలీలకు ఉపాధి, ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు రైతు జగన్‌మోహన్‌రావు తెలిపారు..

### మొదటి పేజీ తరువాయి

## ప్రజల్లో మార్పుతోనే అవినీతి అంతం

అది సాధ్యమయ్యిం దన్నారు. మన దేశంలోని విద్యావ్యవస్థలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అవినీతికి పూతమిస్తున్న ప్రధాన కారణమైన రాజకీయ అవినీతి, అధికార అవినీతిని అంతమొందించాలని అది యువతతోనే సాధ్యమౌతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. అవినీతి అంతమే లక్ష్యంగా పని చేస్తున్న యాక్ సంస్థ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని, తాము చేపట్టిన ఉద్యమానికి తనవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఈఎన్‌టీ వై%ద్యనిపుణులు, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఓరుగల్లు రవిశంకర్ మాట్లాడుతూ అవినీతిని అంతమొందించడం యువతతోనే సాధ్యమౌతుందన్నారు. యాక్ కన్వీనర్ రాజేందర్ మాట్లాడుతూ.. సమాజంలో పేరుకుపోయిన అవినీతిని రూపుమాపేందుకు సంస్థ ద్వారా తమవంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అవినీతిని అంతమొందించేందుకు కృషి చేస్తున్న పలువురు సంస్థ ప్రతినిధులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు లక్ష్మీనారాయణతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు.

## ఆర్‌ఎస్‌ఎస్‌పై రాహుల్ ఫైర్

ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. గుజరాత్‌లో దళితులపై దాడులు దాని నైజానికి నిదర్శనమన్నారు. దళితులు ఈ దేశానికి చెందిన వారు కాదని ఆర్ఎస్ఎస్ అభిమతమన్నారు. తన జాతీయవాద అజెండాను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఆర్ఎస్ఎస్ తరచూ రాజ్యాంగానికి అతీతంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

### గ్రామీణ ప్రాంత వైద్యసేవల్లో

## పారామెడికల్ సిబ్బంది కీలకం

మార్కాపురం : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవందించడంలో పారామెడికల్ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తు న్నారని తెలుగునాడు పారామెడిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీఎల్ వెంకటరావు అన్నారు. మార్కాపురంలో టీఎన్‌సీపీఏ డివిజన్‌స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రబలుతున్న మలేరియా, డెంగీ, గన్యా తదతర వ్యాధులపై ఎప్పటికప్పుడు ఆర్ఎంపీ, పీఎంపీలకు సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రోగి వద్ద డబ్బు ఉన్నా లేకున్నా ఆర్ఎంపీలు, పీఎంపీలు గ్రామీణులకు వైద్యం చేయడం అభినందనీయమన్నారు. మార్కెట్లోకి వచ్చే కొత్త మందుల గురించి తెలుసుకోకుండా ఇవ్వరాదన్నారు.

డ్రగ్ ఇన్ స్పెక్టర్లు, పోలీసుల వేధింపులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు.

## గౌడీయ మఠాల్లో నందోత్సవాలు

కటక్ : కటక్‌లో ఉన్న గౌడీయ మిషన్ ఆధ్వర్యంలో ఉన్న మఠాల్లో నందోత్సవాలు నిర్వహించారు. మఠాల్లో ఆధ్యాత్మిక ప్రవచనాలు, సంకీర్తనలు, నృత్య కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. వందలాదిమంది భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బంసుగల్లీలో సచ్చిదానంద మఠం, బెంగాలీ సాహిలో ఉన్న రాధాకృష్ణ మఠం, తెలంగా బజార్ ప్రాంతంలో ఉన్న మఠాల్లో వేడుకలు నిర్వహించారు. గౌడీయ మిషన్ సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణుని జన్మదినంగా పాటిస్తారు. శ్రీకృష్ణుని జననం తరువాత రోజు నందోత్సవాలు జరుపుకుంటారు. రోజంతా భక్తులు ఉపవాసం పాటించి అర్థరాత్రి తర్వాత భజనాలు చేశారు.

## మహామస్తకాభిషేకాలకు ఉచిత సాంకేతికత

బెంగళూరు : విశ్వవిఖ్యాత శ్రవణబెళగొళ మహామస్తకాభిషేకాల ప్రచారానికి సంబంధించి ఉచితంగా కొంత నూతన సాంకేతికతను సమకూర్చేందుకు అగర బత్తీల తయారీ సంస్థ ముందుకొచ్చింది. సంస్థ ప్రతినిధులు జిల్లా అధికారి రోహిణి సింధూరితో చర్చలు జరిపారు. వాసు సంస్థ అందజేసే సాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అధికారు లకు సూచించారు. జిల్లాలోని వివిధ పర్యాటక కేంద్రాల ప్రచారానికి పెద్దపీట వేస్తారు.

ప్రజలకు వీటికి సంబంధించిన సమాచారం అందు బాటులో ఉండేలా వెబ్‌సైట్‌ను సిద్ధం చేస్తారు. ఇందులో అన్ని వివరాలూ లభ్యమవుతాయి.


### విద్యార్థుల సంఖ్య పెరగటంతో

## ప్రభుత్వ బడికి సామగ్రి అందజేత

చెన్నై : అరియలూరు జిల్లా సెందురై వద్ద మనపత్తూరు పంచాయతీ యూనియన్ ప్రాథమిక పాఠశాల ఉంది. దీనికి ఆ ప్రాంత ప్రజలు కానుకలు అందజేశారు. 1937లో ప్రారంభించిన ఈ బడిలో కనీస వసతులు లేకపోవటంతో గతేడాది 25 విద్యార్థులు మాత్రమే చదివారు. దాంతో ఉపాధ్యాయులను నియమించలేదు. ప్రధానోపాధ్యాయుడు తిరుమూర్తి మాత్రమే అన్ని బాధ్యతలు చూసుకునేవారు. ఒకటి నుంచి అయిదో తరగతి వరకు అందరు విద్యార్థులకూ ఆయనే పాఠాలు చెప్పేవారు. రోజురోజుకీ విద్యార్థుల రాక తగ్గుతూ వస్తుండటంతో అందరూ ఆందోళన చెందారు. హెచ్ఎం, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు జ్యోతి, సంఘ సభ్యులు కరుణానిధి, మణి తదితరులు దీనిపై సుదీర్ఘంగా ఆలోచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచే ప్రయత్నాలు చేపట్టారు. మనపత్తూరు గ్రామంలో ఉండే మహిళా స్వఛ్ఛేద సంస్థ సభ్యులు, యువకులు, గ్రామ ప్రముఖుల సాయంతో స్థానికులకు అవగాహన కల్పించారు. వారి క ృషి ఫలించింది. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 140కి పెరిగింది. బడిలో కనీస వసతులు కల్పిం చేందుకు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సంఘ సభ్యులు ముందుకొచ్చారు.

అవసరమైన వస్తువులను మంగళవారం కానుకలుగా ఇచ్చారు. సుమారు రూ.40 వేల విలువ్కెన నీటి తొట్టె, కుర్చీలు, విద్యార్థులు భోజనం చేసేందుకు పళ్లేలు, గ్లాసులతోపాటు బీరువా, నిచ్చెన, రేడియో వంటి వస్తువులను తీసుకొచ్చి ప్రధానోపాధ్యాయుడు తిరుమూర్తికి అందించారు.

## బుగ్గిపాలైన 75 ద్విచక్ర వాహనాలు



చెన్నై : కుంభకోణంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 75 ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి. పోలీసుల కథనం మేరకు... ఇక్కడి ధర్మపురం ప్రాంతానికి చెందిన బాబు, ప్రభు. అన్న దమ్ములు. వీరు కుంభకోణం పాత బస్టాండు వద్ద సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాల క్రయ, విక్రయాల దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణం సమీపంలోనే ఓ గాదాము ఉంది. అక్కడ వాహనాలను ఉంచేవారు. దుకాణం మూసి ఇంటికి లవెళ్లారు. అర్ధరాత్రి సమయంలో గోదాములో అగ్ని ప్రమాదం ఏర్పడింది. ఇది చూసిన స్థానికులు కుంభకోణం అగ్నిమాపక కేంద్రం, గోదాము యజమానులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను ఆర్పారు. అప్పటికే గోదాములోని 75 ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి. గోదాములో రెండు సీసీ కెమెరాలు ఉన్నాయి. వాటిని పరిశీలించగా రాత్రి 11.45 గంటల వరకు మాత్రమే ద ృశ్యాలు నమోదయినట్లు తెలిసింది. కెమెరాలను ఆపేసి ఎవరైనా గోదాముకు నిప్పంటించారా అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## గిరిజనుల అభ్యున్నతికి పాటుపడాలి: ఎంపీ నగేష్



భీంపూర్ : ఆదిమ గిరిజన సంక్షేమ సలహా కమిటీ గిరిజనుల అభ్యున్నతికి పాటుపడాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. అందర్‌బంద్‌లో ఆదిమ గిరిజన సంక్షేమ, సలహాకమిటీ ఛైర్మన్ లక్కేరావు, డైరెక్టర్లను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ గోడం నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధిపనులు చేపడుతోందన్నారు. ఇంటింటికీ మిషన్‌భగీరథ కింద శుద్ధజలం అందేలా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఆదిమ గిరిజన సంక్షేమ సలహా కమిటీ ఛైర్మన్ లక్కేరావు మాట్లాడుతూ ఎంపీ నగేష్ ప్రతిపాదనల మేరకే తాను ఛైర్మన్‌గా నియమితులైనట్లు తెలిపారు. గిరిజనుల అభ్యున్నతికి తనవంతు కృషిచేస్తామని భరోసానిచ్చారు. ఈసందర్భంగా రూ.6 లక్షలతో రాయిసెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. హరితహారం కింద మొక్కలు నాటారు. ఎస్సీలకు దళితబస్తీ భూములు ఇచ్చినట్లుగానే ఎస్టీలకు పథకం వర్తింపజేయాలని, ఆశ్రమోన్నతపాఠశాల వాటర్‌ప్లాంటు, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో తాంసి మండల ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, అందర్‌బంద్ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణయాదవ్, సర్పంచి అన్నుపటేల్, తాంసి, భీంపూర్ మండలాల తెరాస కన్వీనర్లు కృష్ణ, సంజీవరెడ్డి, అధికార ప్రతినిధి రాజు, డైరెక్టర్లు దేవ్‌రావు, ఈశ్వరీబాయి, గోపాల్, బాపురావు, మాంతయ్య, తుల్సిరాం, మనోహర్, తానాజీ, ఆయా మండలాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బేల: తెలంగాణ దక్కణ్ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందాలని అటవీ, బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగురామన్న అన్నారు. బేల మండలం చప్రాల గ్రామానికి మంజూరైన తెలంగాణ దక్కణ్ గ్రామీణ బ్యాంకు నూతన శాఖను మంత్రి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు, గొండులు, గిరిజనులకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తాను ఇచ్చిన హామీ మేరకు నెలరోజుల్లోనే చప్రాలలో బ్యాంకు శాఖను ఏర్పాటు చేయించామన్నారు. మండలంలోని అన్నీ పంచాయతీలకు శ్మశాన వాటికలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. డీజీబీ రిజినల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడికి బ్యాంకు సేవలు అందించాలనే ఉద్దేశంతో అవసరమున్న చోట శాఖ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా తమ బ్యాంకుల్లో సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం మండలంలోని 126 లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అంతకు ముందు డ్వాక్రా మహిళలకు రూ.70లక్షల రుణాల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర మంత్రి జోగురామన్న



జైనథ్ : పేదల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలో దళితబస్తీ పథకం కింద 81 ఎకరాలకు పట్టాలను, 157 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన బుధవారం పంపిణీ చేశారు. మార్కెట యార్డులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.75,116 వేలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు సీఎం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. పక్కనున్న భాజపా ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. దళితబస్తీ పథకంలో ఆదిలాబాద్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. దళిత రైతు రాజు అయ్యేందుకు అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన రహదారులు నిర్మించామని, రూ.20 కోట్లతో జైనథ్‌లో గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీలతో పాటు ఎస్టీలకు భూములు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జైనథ్ ఏఎంసీ వె%స్ ఛైర్మన్ ఎల్టి భూమారెడ్డి, ఉపసర్పంచి గణేశ్‌యాదవ్, ఆలయ కమిటీ ఛైర్మన్ ఎస్.లింగారెడ్డి, ఐటీడీఏ డె%రెక్టర్ పెందూర్ దేవన్న, ఏఎంసీ మాజీ ఛైర్మన్లు అడ్డి భోజారెడ్డి, తల్లెల చంద్రయ్య, తెరాస మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మద్దుల వూషన్న, గడ్డం పోతారెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ శంకర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్ టీకా కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి




ఎదులాపురం : ఎంఆర్(మిజిల్స్-రూబెల్లా) టీకా కార్యక్రమం ప్రారంభించడానికి జిల్లా వైద్యారోగ్య శాఖ జిల్లా వ్యాప్తంగా పూర్తి ఏర్పాట్లు చేసింది. కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో పుర అధ్యక్షురాలు ఉదయం పది గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి తొడసం చందు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. జిల్లాలో తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయస్సున్న మొత్తం పిల్లల సంఖ్య 2,12,952 ఉందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 1,89,678 మంది పిల్లల లక్ష్యం పూర్తి చేయటానికి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మొదటి రెండు వారాలు 157 ప్రైవేటు, 1,252 ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు ఈ టీకాను అందించనున్నట్లు తెలిపారు. ఆ తరువాత రెండు వారాల పాటు జిల్లాలోని 1,257 అంగన్‌వాడి కేంద్రాల్లోని పిల్లలకు వేయటానికి ఏర్పాట్లు చేశామన్నారు. సెప్టెంబర్ 25 వరకు నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ టీకా వేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 పీహెచ్‌సీలు, 5 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని 36 మంది వైద్యులు, 223 మంది ఏఎన్ఎంలు, 26 మంది స్టాఫ్‌నర్సులు, 124 మంది పర్యవేక్షకులు, 12 మంది సీహెచ్‌ఓలు, 18 మంది ఫార్మాసిస్టులను ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి నియమించినట్లు పేర్కొన్నారు. ఈ టీకా వల్ల సాధారణంగా ఎటువంటి దుష్పరిణామాలు ఉండవన్నారు. సమావేశంలో డిప్యుటీ డీఎంహెచ్ఓ పి.సాధన, యునిసెఫ్ ప్రతినిధి విక్రమ్‌రెడ్డి, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం డీపీఎం స్వామి, ఫార్మాసిస్ట్ శ్రీకాంత్, ఆరోగ్య బోధకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామ కల్యాణోత్సవం

భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామివారికి తిరుమంజనం ఘనంగా జరిగింది. ప్రధాన ఆలయంలో స్వామివారికి సుప్రభాతం నిర్వహించి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. క్షేత్ర విశిష్టత అలరించింది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేనుల వారిని పూజించి పుణ్యాహ వాచనం చేసి కంకణ ధారణ నిర్వహించారు. కన్యాదానం చేసి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రధారణ నిర్వహించారు. రామయ్యకు అత్యంత ఘనంగా యజ్ఞోపవీత ధారణ జరిపారు. మాంగళ్యధారణ మంత్రముగ్ధులను చేయగా తలంబ్రాల వేడుక తన్మయులను చేసింది. నిత్య కల్యాణ ఘట్టాన్ని వీక్షించిన భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. చిత్రకూట మండపంలో స్థానాచార్యులు స్థలసాయి నేతృత్వంలో శ్రీమద్భాగవత సప్తాహం వైభవంగా జరిగింది. అర్చకులు భక్తిశ్రద్ధలతో హోమాన్ని జరిపారు. శ్రావణ శుక్రవారం పూజల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు కోరారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ కాంగ్రెస్

మెదక్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు అక్టోబరులో 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా విద్యాధికారి సరోజినిదేవి తెలిపారు. స్థానిక గీతా ఉన్నత పాఠశాలలో మెదక్, హవేలిఘణపూర్, రామాయంపేట, నిజాంపేట, పాపన్నపేట, రేగోడ్, అల్లాదుర్గం, టేక్మాల్, పెద్దశంకరంపేట మండలాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్టులు జిల్లాస్థాయిలో నమోదు కావాలని ఆమె సూచించారు. ప్రాజెక్టుల నిర్వహణ విధానం, నిర్వహించాల్సిన అంశాలను జిల్లాసైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

సమావేశంలో ఆర్పీలు ప్రభు, రాజ్‌కుమార్, ఎంఈవో నీలకంఠం, గీతా పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్, వైస్‌ప్రిన్సిపల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో తితిదే వసతి నిర్మాణ పనులు

భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం చేయూత అందిస్తుంది. తానీషా కల్యాణ మండపంలో రామాలయం కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. దీని వెనుక వైపున సుమారు ఎకర స్థలం ఉంది. ఇక్కడ తితిదే వసతి గదుల నిర్మాణం చేయదలిచింది. అడ్డుగా ఉన్నాయనే కారణంతో కొన్ని పాత నిర్మాణాలను తొలగించారు. సుమారు రూ.4.5 కోట్లతో వసతి సదుపాయాలను కల్పించనున్నందున క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయి. కొత్త నిర్మాణాలకు వీలుగా మట్టిని తొలగిస్తున్నారు. ఇలా తొలగించిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా శిల్పినగర్ కాలనీలోని దేవుడి స్థలంలో డంపింగ్ చేస్తున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తితిదే ధర్మకర్తల మండలిలో సభ్యులుగా ఉండడంతో నిధుల మంజూరులో కీలక పాత్ర పోషించారు. ఈ పనులు పూర్తయితే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మట్టిని తోలే క్రమంలో తానీషా మండపం నుంచి కోదండ రామాలయం వైపున ట్రాక్టర్ ట్రక్కుల నుంచి మట్టి జారి పోయి వీధులన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి.

దీనిపై యంత్రాంగం దృష్టి సారించాల్సి ఉంది. ఇలా మట్టి లేవకుండా రోడ్లను ట్యాంకర్లతో తడపడంగానీ ఎప్పటికప్పుడు మట్టిని తొలగించడం గానీ చేయాల్సి ఉంది.

## మట్టి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించాలి

### హిందూ సమాజ్ ఉత్సవ సమితి



ఆదిలాబాద్ : వినాయక చవితి పండగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని హిందూ సమాజ్ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగిలి ఆశన్న, ప్రఫుల్ వజే అన్నారు.

జిల్లా కేంద్రంలోని వినాయక్‌కూడలి శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డారు. నవరాత్రుల సందర్భంగా మండళ్ల నిర్వాహకులు మట్టి వినాయక విగ్రహాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మట్టి విగ్రహాలే పర్యావరణాన్ని పరిరక్షిస్తాయన్నారు. జిల్లా కేంద్రంలో ఎందరో హస్త కళాకారులు ఉన్నారని, పాతికేళ్లుగా మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న వీరికి ఉపాధి మార్గం ఇదొక్కటేనన్నారు. పీఓపీ విగ్రహాలకు విషపూరిత రసాయనాలు ఉంటా యని, నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. సమావేశంలో సమితి నాయకులు సుధీర్‌కుమార్, కొత్తవార్ రాజేశ్వర్, మెట్టు ప్రహ్లాద్, భోంస్లే దశరథ్ పటేల్, కోవ మనోహర్, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్రంలో పెరుగుతున్న కష్టాలు

### టీమాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగయ్య

కల్వకుర్తి : జీవితాలు బాగుపడతాయని పోరాడి సాధించుకొన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సమస్యలను పరిష్కారానికి నోచుకోకపోగా కష్టాలు పెరుగుతున్నాయని టీ మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగయ్య, పీఆర్‌ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పరశురాములు అన్నారు. పట్టణంలోని టీఎస్‌యుటీఎఫ్ భవనంలో తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పుణ్యమాఅని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాడిన వారి ఆశలు గల్లంతయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన వనరులు మనకే దక్కించుకోవడానికి పోరాటం చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చిన పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 93 శాతంగల ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీలు సామాజిక న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని, అణగారిన కులాలను రాష్ట్ర పాలకులు అణగదొక్కాలనే ప్రయత్నంలో ఉన్నారని వారు ఆరోపించారు. సబ్ ప్లాన్ల నిధులు దారి మళ్లించాలని చూస్తున్నారని, యువతకు నిరుద్యోగులను చేసి వీధిపాలు చేశారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు తెలంగాణ ప్రభుత్వం అమ్ముడుపోతోందని ఆరోపించారు. ఈ నెల 20న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరగనున్న జిల్లా టీమాస్ సదస్సులో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏపీ మల్లయ్య, వివిధ సంఘా నాయకులు విష్ణు, రమేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు సర్దార్ నాయక్, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, శివ, రామస్వామి, రాజేందర్, మురళి, జంగయ్య, ఆంజనేయులు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 3 నుంచి జగదాంబ భవానీ వ్రత దీక్షలు

సంగారెడ్డి మున్సిపాలిటీ : సెప్టెంబరు 3 నుంచి 23వ తేదీ వరకు శ్రీ జగదాంబ భవానీ వ్రత దీక్ష మహోత్సవాలు జిల్లాలోని అన్ని తండాలలో నిర్వహించాలని ఆల్ ఇండియా లంబాడ శక్తిపీఠ్ సహాయ కార్యదర్శి విఠల్‌నాయక్ రాథోడ్ తెలిపారు.

ఆయన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 3న ఉదయం 8 గంటలకు పుల్కల్ మండలం లక్ష్మిసాగర్ పంచాయతీ పరిధిలోని విఠల్‌నాయక్ తండాలో తాను స్వయంగా దీక్షలో పాల్గొంటానని పేర్కొన్నారు. 21 రోజుల పాటు దీక్ష చేపట్టాలన్నారు.

## టోకెన్ సమ్మె విజయవంతం చేయాలి

ఖమ్మం : మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29, 30 తేదీల్లో నిర్వహించతలపెట్టిన మున్సిపల్ కార్మికుల టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కర్యాదర్శి కె. సూర్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు ఎస్ఏ జలీల్ పిలుపునిచ్చారు. టోకెన్ సమ్మె విజయవంతం కోరుతూ నగరంలోని షాదీఖానాలో కార్మికసంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెంచినట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో, నగరపాలక సంస్థల్లో, నగరపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 14ను అమలు చేయాలని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసిన విధంగానే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, కాంట్రాక్టు కార్మికుడికి సైతం పర్మినెంట్ ఉద్యోగితో సమానంగా వేతనాలు ఇవ్వాలని తీర్పులో పేర్కొందని గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా ఒకేరకమైన పనులు చేసే కాంట్రాక్టు కార్మికులకు జీహెచ్‌ఎంసీలో ఒకరకంగా, జిల్లాల్లో మరోరకంగా వేతనాలు చెల్లించడం సబబుకాదన్నారు. సదస్సులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సింగు నర్సింహారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ పాషా, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీజీ క్లెమెంట్, ఐఎఫ్‌టీయూ నాయకులు సీహెచ్ విప్లవ్‌కుమార్, వివిధ యూనియన్ల నాయకులు లక్ష్మీనారాయణ, పద్మ, వెంకన్న, జయరాజు, రాములు, గురవయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, యాకూబ్‌పాషా, దుర్గమ్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో

### మోడల్ సర్వే ఓటర్ల సమగ్ర సర్వేతో ఓటర్ల జాబితాల ప్రక్షాళన

రఘునాథపాలెం : ఓటర్ల సమగ్ర సర్వే(ఐఆర్ఈఆర్)కు జిల్లాలోని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలను మోడల్‌గా తీసుకుని సర్వే జరుపుతున్నట్లు ఖమ్మం ఎన్నికల ఉపతహసీల్దారు కేవీ పవన్‌కుమార్ తెలిపారు. రఘునాథపాలెం మండలంలో జరుగుతున్న సర్వేను ఆయన తహసీల్దారు డి.తిరుమలాచారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బూత్ స్థాయి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కారాలను వివరించారు. అనంతరం ఆయన తహసీల్దారుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఓటర్ల జాబితాల సర్వేకు ప్రతి జిల్లాకు రెండు నియోజకవర్గాలను ఎంపిక చేశారని, జిల్లాలోని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలను ఈ విధంగా సర్వేకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 260 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో ఖమ్మం నగర పరిధిలో 224, రఘునాథపాలెం మండల పరిధిలో 36 పోలింగు కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాల పరిధిలో మొత్తం 2,66,840 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రస్తుతం నగరంలోని కొన్ని పోలింగు కేంద్రాల పరిధిలో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో విభజన చేయడం జరిగిందని, దీనివల్ల కొత్తగా మరో 13పోలింగు కేంద్రాలు ఏర్పాటవుతున్నాయన్నారు. ఓటర్ల సర్వే ప్రారంభమయ్యిందని, సర్వేకు బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక ట్యాబ్‌లను అందజేశారన్నారు. ట్యాబ్‌లలో ఓటర్ల నమోదుపై బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారని, సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

ఓటర్ల పేర్లలో, చిరునామాలో తప్పుల సవరణ, స్థానికంగా ఉండని ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల చేర్పు, ఓటరు ఫొటో, ఆధార్ అనుసంధానం వంటి అన్ని పనులు ఏకకాలంలో పూర్తవుతాయన్నారు. అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ఓటర్ల నివాసం జియోట్యాగింగ్ అవుతుందని, ఆగష్టు 20వ తేదీ లోపు సర్వేను పూర్తి చేయాల్సి ఉందన్నారు. కొత్త ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ అని అన్నారు. జీపీఎస్ యాక్టివేషన్ తొలిసారిగా జరుగుతోందన్నారు. గతంలో ఒకే ఇంట్లో నివసించే ఓటర్లు రెండు పోలింగు కేంద్రాలలో ఉన్న సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం నిర్ణిష్ట హద్దుల మధ్య ఉన్న నివాసాలలోని ఓటర్లందరూ ఒకే పోలింగు కేంద్రం పరిధిలోకి వస్తారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే విజయవంతం అయితే రాష్ట్రస్థాయిలో అమలు చేసే అవకాశం ఉందన్నారు. మారుమూల గ్రామాలలో సిగ్నల్ సమస్య, కొన్ని ప్రాంతాలలో ఓటర్ల అప్‌లోడ్ ఆలస్యం అవుతుండటం, కొన్ని ట్యాబ్‌లు పనిచేయకపోవడం వంటి సమస్యలు గుర్తించామన్నారు. వీటిని పరిష్కరించి సర్వే సక్రమంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దారు తిరుమలాచారి, డీటీ పవన్‌కుమార్‌లు వివరించారు

# విజయభాను సంపాదకీయం

## రాగద్వేషాలకు అతీతంగ ఉండాలి

అమెరికాలో శ్వేత దురహంకారం పెచ్చరిల్లిపోతున్నది. కొన్ని తెల్లజాత్యహంకార సంస్థలు విద్వేషాలను రగిలించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ విద్వేష భావజాలానికి వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఉద్యమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శ్వేత ఆధిపత్య భావజాలాన్ని నిస్సంకోచంగా ఖండించడానికి బదులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరుపక్షాలను ఒకే గాటన కడుతూ మాట్లాడటం ఆశ్చర్యంగా ఉన్నది. వర్జీనియాలోని చార్లొట్స్‌విల్లేలో చెలరేగిన హింసను ఖండించడానికి కూడా ట్రంప్ మొదట తాత్సారం చేశారు. ఆ తరువాత శ్వేత దురహంకారులను వెనకేసుకొస్తూ మాట్లాడారు. తప్పనిసరై విద్వేషాలను ఖండించినా, ట్రంప్ మొగ్గు శ్వేత దురహంకారుల వైపే ఉండటం గమనార్హం. అబ్రహాం లింకన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెరికాలో బానిసత్వాన్ని రద్దు చేయాలనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. అభివృద్ధి చెందిన ఉత్తరాది రాష్ట్రాలకు భిన్నంగా, వ్యవసాయం ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల పాలకవర్గాలు బానిసత్వాన్ని రద్దు చేయడాన్ని వ్యతిరేకించాయి. ఈ రాష్ట్రాలు అమెరికా నుంచి విడిపోవడానికి యత్నించడంతో అంతర్యుద్ధం జరిగింది. దక్షిణాది రాష్ట్రాల సైన్యాలకు నాయకత్వం వహించిన సైన్యాధిపతులు రాబర్ట్ ఇ లీ, స్టోన్‌వాల్ జాక్సన్‌లను శ్వేత దురహంకారులు ఇప్పటికీ జాతి హీరోలుగా భావిస్తుంటారు. చార్లొట్స్‌విల్లేలో ఎంతోకాలంగా ఉంటున్న రాబర్ట్ ఇ లీ విగ్రహాన్ని తొలిగించాలని నిర్ణయించడంతో వివాదం మొదలైంది.

చార్లొట్స్‌విల్లేలో రాబర్ట్ ఇ లీ విగ్రహం తొలిగింపునకు వ్యతిరేకంగా శ్వేత దురహంకారులు ఊరేగింపు తీశారు. ఈ విద్వేష భావజాలాన్ని వ్యతిరేకిస్తూ లౌకిక, ప్రజాస్వామిక శక్తులు కదిలివచ్చాయి. ఈ ఉద్రిక్త పరిస్థితులలో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. శ్వేతదురహంకార వర్గాని కి చెందిన ఒకరు తన కారును వ్యతిరేకవర్గం వారిపైకి నడుపడంతో పౌరహక్కుల కార్యకర్త ఒకరు మరణించారు. ఇంతగా తెగించినప్పటికీ శ్వేత దురహంకారులను ఖండించడానికి ట్రంప్‌నకు మనసొప్పడం లేదు. ఒకవైపు చెడ్డవారున్నారు. మరోవైపు కూడా హింసాపరులు ఉన్నారు... తెల్లజాతీయవాదులను వ్యతిరేకించేవారు ఆయుధాలతో వచ్చారు. వారికి అక్కడికి రావడానికి అనుమతి లేదు... కాగడాలు పట్టుకొని వచ్చిన వారంతా నాజీలు, తెల్లజాత్యహంకారులు అనుకోవద్దు అంటూ ట్రంప్ ఇరు పక్షాలను ఒకే గాటన కట్టి మాట్లాడారు. రాబర్ట్ ఇ లీ విగ్రహాన్ని ఈ వారం కూలగొడతారు. స్టోన్‌వాల్ జాక్సన్ విగ్రహాన్ని కూడా కూలదోస్తున్నారని తెలిసింది. వచ్చే వారం జార్జి వాషింగ్టన్ విగ్రహాన్ని కూడా కూలదోస్తారా? ఆ తరువాత వారం థామస్ జెఫర్‌సన్ విగ్రహమా? అని ట్రంప్ అన్నారు. రాబర్ట్ ఇ లీ, స్టోన్‌వాల్ జాక్సన్ దేశాన్ని ముక్కలు చేయడానికి యుద్ధానికి దిగినవారు కాగా, జార్జి వాషింగ్టన్ అమెరికా జాతిపిత. థామస్ జెఫర్‌సన్ అమెరికా స్వాతంత్ర్య ప్రకటనను లిఖించిన మహానేత. ఇరువురూ దేశాన్ని పాలించి దిశానిర్దేశం చేసినవారు. అంతర్యుద్ధ కాలం నాటి శ్వేత దురహంకార సైనికాధిపతులను అమెరికా జాతి నిర్మాతలతో పోల్చడాన్ని విజ్ఞతగల వారెవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ట్రంప్ అధికారానికి వచ్చిన నాటినుంచి అనేక తప్పటడుగులు వేస్తున్నప్పటికీ, సామాజిక అశాంతి పేట్రేగిపోయే విధంగా వ్యాఖ్యలు చేయడం తీవ్ర వ్యతిరేకతను స ృష్టిస్తున్నది. ఆయన వ్యాఖ్యల పట్ల దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్పందన కనబడుతున్నది.

ట్రంప్ వ్యాఖ్యలను ప్రతిపక్షాల వారే కాదు, ఆయన సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన పెద్దలు కూడా సమర్థించకపోవడం గమనార్హం. ట్రంప్ మొదటి నుంచీ విద్వేషాలను, జాతి వివక్షను ఉసిగొలుపుతున్నారని ప్రతినిధుల సభలోని డెమొక్రాటిక్ పార్టీ నాయకురాలు నాన్సీ పెలోసీ విమర్శించారు. శ్వేత దురహంకార మూకలు దారుణాలకు పాల్పడుతూ హత్యలు చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు దానిని అర్థం చేసుకోగలిగి ఉండాలె అని ఆమె వ్యాఖ్యానించారు. జాతి విద్వేషవాదులను, వారిని వ్యతిరేకిస్తున్న వర్గాన్ని ఒకే నైతిక కోణంలో చూడకూడదని మరో నాయకుడు హితవు చెప్పారు. మనం ఏ పక్షమో తేల్చుకోవలసిన తరుణమిది అని మాజీ అటార్నీ జనరల్ ఎరిక్ హెూల్డర్ అన్నారు. శ్వేత దురహంకారం విభేదాలకు దారితీస్తుంది. దేశ విలువలకు విరుద్ధమైనది. ఈ విషయంలో నైతిక సందిగ్ధతకు తావు లేదు అని రిపబ్లికన్ పార్టీకే చెందిన స్పీకర్ పాల్ ర్యాన్ స్పష్టం చేశారు. దీనిని బట్టి ట్రంప్ విధానాలకు అమెరికా సమాజంలో మద్దతు లేదని స్పష్టమవుతున్నది. బహుళ సమాజాలలో ఒక్కోసారి విద్వేషాలు ప్రబలవచ్చు. కానీ పాలకులు రాగద్వేషాలకు అతీతంగా ఉండి అందరి మన్ననలు పొంది, వ్యవస్థ మీద నమ్మకం పెంచాలె.

## రైతులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు'



కాంచీపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను విస్మరిస్తున్నారని డీఎంకే పార్టీ ఎమ్మెల్యేలు దురైమురుగన్, కె. సుందర్ ధ్వజమెత్తారు. రైతుల ప్రయోజనాలు - సంక్షేమం కోసం డీఎంకే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా స్థానిక కావలాన్ గేటులో డీఎంకేతో పాటు కాంగ్రెస్, వీసీకే, తమిళగ వాళ్వురిమై కట్చి, సీపీఐ, సీపీఎం, మనిదనేయ మక్కళ్ కట్చి సంయుక్తంగా ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని బినామీ ప్రభుత్వానికి రైతుల కష్టాలు కనబడడం లేదన్నారు. కాంగ్రెస్ మాజీ ఎంపీ పి.విశ్వనాథన్, పట్టణ డీఎంకే కార్యదర్శి సన్‌బ్రాండు కె.ఆర్ముగం, ఎమ్మెల్యేలు ఆర్టీ అరసు, పుహళేంది, మాజీ ఎమ్మెల్యే సౌందరరాజన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్వీ కుప్పన్, దక్షిణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.వి.మదియళగన్, వ్యవ సాయ సంఘాల ప్రతినిధి దైవశిఖామణితో పాటు వివిధ పార్టీల నిర్వాహకులు పాల్గొన్నారు.

నీట్‌ను రద్దు చేయాలి

రాష్ట్రంలో నీట్‌కు ఏడాది పాటు మినహాయింపు కాకుండా మొత్తానికే రద్దు చేయాలని.. అందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని దురైమురుగన్ కోరారు. ఆందోళన కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, అన్ని శాఖల ఆధ్వర్యంలో అభివ ృద్ధి కుంటు పడిందన్నారు. డీఎంకే అధ్యక్షుడు కరుణానిధి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. అన్నాడీఎంకేలో ప్రస్తుతం ఉన్న మూడు వర్గాలు త్వరలో అయిదుగా ఏర్పడుతాయన్నారు.

### ఫలపుష్ప ప్రదర్శనతో

## లాల్‌బాగ్‌కు రూ.2.14 కోట్ల ఆదాయం

బెంగళూరు :స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని లాల్‌బాగ్‌లో పది రోజుల పాటు నిర్వహించిన ఫలపుష్ప ప్రదర్శనకు రికార్డు స్థాయిలో రూ.2.41 కోట్ల ఆదాయం సమకూరిందని ఉద్యానశాఖ అధికారులు వెల్లడించారు. ఒక్క రోజే ప్రదర్శనకు 2.13 లక్షల మంది సందర్శకులు కవిమనె, కవి శైల, ఇతర పూల ఆక ృతులను సందర్శించారు. పది రోజుల ప్రదర్శనలో 4.28 లక్షల మంది సందర్శకులు, 36,500 మంది బాలలు, 66,500 మంది విద్యార్థులు, పాస్‌లు ఉన్న 42 వేల మందితో కలిపి 5.74 లక్షల మంది లాల్‌బాగ్‌ను సందర్శించారు. ఆగస్టు 4 నుంచి 14 వరకు టిక్కెట్ల విక్రయంతో రూ.1.51 కోట్ల ఆదాయాన్ని గడించగా, చివరి రోజు రూ.62.40 లక్షలు సమకూరాయి.

భారీ వర్షం కురవటం, సాయంత్రం వరకు ఆకాశం మేఘావృతమై ఉన్నప్పటికీ ఎక్కువ మంది లాల్‌బాగ్‌ను సందర్శించారని అధికారులు తెలిపారు.

## 'ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించాలి'



వేలూరు : వూరీసు కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించే వారికి అవకాశాలు కల్పించాలని వేలూరు వీఐటీ కులపతి జి.విశ్వనాథన్ పేర్కొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించి అనేక రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ స్టాన్లీ జోన్స్ కరుణాకరన్ అధ్యక్షతన కళాశాల ఆడిటోరియంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా వేలూరు సీఎస్ఐ డయోసిస్ పేరాయర్ రాజవేలు పాల్గొన్నారు. విద్యా రంగంలో రాణిస్తున్న వీఐటీ కులపతి జి.విశ్వనాథన్‌కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ ప్రసంగిస్తూ... వూరీసు కళాశాల 119 సంవత్సరాల పురా తన మైనదని గుర్తుచేశారు. డాక్టరు సర్వేపల్లి రాధాక ృష?న్ లాంటి మహామహులు ఇక్కడ విద్యనభ్యసించారని తెలిపారు. 1955లో ఇక్కడ ఇంటర్మీడియట్ వరకు చదివానని పేర్కొన్నారు. గణితం, సైన్సు పాఠాలు నచ్చక ఆర్ట్స్ చదివానని... ప్రస్తుతం ఇంజినీరింగు కళాశాల స్థాపించి దాన్ని విశ్వవిద్యాలయ స్థాయికి తీసుకొచ్చానని తెలిపారు. ప్రస్తుతం ఈ కళాశాలలో 4 వేల మంది చదువుతున్నట్లు తెలిసిందని... ఈ సంఖ్యను మరింత పెంచడానికి కళాశాల నిర్వాహకం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎప్పుడో ఇది విశ్వవిద్యాలయ స్థాయికి చేరి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. కళాశాలలో తరగతి గదుల కొరత ఉన్నట్లు తన ద ృష్టికి వచ్చిందని... నిర్మాణానికి సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ బాల్‌రాజ్, విశ్రాంత ప్రిన్సిపల్ డేనియల్ ఎళిలరసు, కళాశాల కార్యదర్శి శర్మనిత్యానందం, పూర్వ విద్యార్థి కదరివన్, న్యాయవాది నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల సమస్యలపై విపక్షాల ఆందోళన

కోయంబత్తూరు : డీఎంకే రైతు విభాగం సారథ్యంలో వివిధ పార్టీలకు చెందిన వేయి మంది నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. దక్షిణ తహసీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయని డీఎంకే రైతు విభాగ కార్యదర్శి కేపీ రామలింగం పేర్కొన్నారు. రైతుల దీనావస్థపై ముఖ్యమంత్రి పళనిస్వామి ఒక్కమాటయినా మాట్లాడకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 30న వ్యవసాయ రుణాల మాఫీ, కావేరి మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రం మీద ఒత్తిడి తేవాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించామన్నారు. తప్పకుండా తగిన చర్యలు తీసు కుంటానని ఆయన మాట ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

డీఎంకే జిల్లా కార్య దర్శులు ఎం.కార్తిక్ (అర్బన్ సౌత్), ముత్తుస్వామి (అర్బన్ నార్త్), తమిళ్‌మణి, సీఆర్ రవిచంద్రన్, మయూర జయ కుమార్ (అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు), ఆరుముగం (సీపీఐ), రామమూర్తి (సీపీఎం), ఆరుచామి (తందయి పెరియార్ ద్రావిడ కళగం), మాజీ మంత్రులు పొంగళూరు పళనిస్వామి, కన్న ప్పన్ పాల్గొన్నారు. ఆందోళన కారణంగా గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది.

## రక్తదాన శిబిరం

బరగఢ్ : బరగఢ్ జిల్లా బెడన్ సమితి భక్టీ పంచాయితీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఒడియా దినపత్రిక సంబాద్ అమొ ఒడిస్సా ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి భాజపా నేత డి.మురళీక ృష? ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానంపై సంబాద్ యాజమాన్యం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిందని ప్రశంసించారు. సమాజ సేవకుడు మంటు షఢంగి ప్రథమ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

## సమకాలీనం

### 'సృష్టి శోకం'

వారి పరిపాలన అలానే ఉంటుంది
మార్పులు - చేర్పులుండవు
వారి పరిపాలనలో...హాని చెయ్యని జంతువేది?
హాని పొందని జంతువేది?
ఈశ్వరుని ఆజ్ఞ లేనిదే
చీమైనా కుట్టదందురు ...వారి
పూర్తిగా చావనివ్వరు
పూర్తిగా బ్రతకనివ్వరు
చావూ-పుట్టుకలేని
స్వర్గసీమలో ఉంచనివ్వరు
ఎండలకు-వానలకు ప్రాణాలు
అల్లకల్లోలం జేయుచుందురు ...వారి
అడవుల్లో జంతువులను ఆకలి అనే
ఆవేదన సృష్టించి ఒక జంతువుని
ఇంకొక్క జంతువు బలి తీసుకొనునట్లు చేతురు
బాహ్య ప్రపంచంలో మనుష్యులను ఆకలిని, కోరికలను
సృష్టించి ఒకర్ని-ఒకరు మోసం చేయునట్లు చేతురు
నీటిలో జలచరములను ఆకలి సృష్టించి
ఒకదానిని ఒకటి చక్షించినట్లు చేతురు ...॥వారి॥
జీవి చస్తే కాల్చి బూడిద చేయుటకన్నా!
జీవి చస్తే భూమిలో పాతి మట్టి చేయుటకన్నా!
ఒక జంతువు కాహార్యం అగుట మిన్నయని
ఆ, భగవంతుడు జంతువులను అలా చేస్తున్నాడు కాబోలు ...వారి
నీ ఆకలికి వేరే జంతువో! వృక్షమో! కావాలిగదా!
మరి ఆ జంతువు ఆకలికి నువ్వో! ఇంకొక్క జంతువో!
కావాలిగదా!
నువ్వు-నీలాంటి వాళ్ళు చిరంజీవిగా భువిపై ఉంటే
రాబోయే తరంవారి గతి భువిపై ఏది?
అందుకే
నీ వ్రాత వ్రాసింది ఒకరు
నీచే చేతలు చేయించింది ఒకరు
నీ కాలం మూడిందని ప్రాణం తీసుకుపోయింది ఒకరు ...॥వారి॥
నన్ను పుట్టించమన్నానా!
నన్ను చంపమన్నానా!
మధ్యన కన్ను నానా పాట్లు పెట్టమన్నానా!
అని గోడు పెట్టుకున్నా! ఆలకించరే- కన్పించరే
ఏ రాయినో! పుట్టనో! చెట్టునో! చెప్పుకోవాలే తప్పా!
ఇక స్ట్రయిక్‌లు, సమ్మెలు - ఏం చెయ్యగలరు ...॥వారి॥

... కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం:7702977293

## పంచాంగం

మాసం : శ్రావణ : తిథి : ఏకాదశి ఉ.8.32;
ఆరుద్ర రా.8.52; ఉ.వ.6.19ల 7.49

శుక్రవారం
18-08-2017

**మేషం** : వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. **వృషభం** : వ్యవసాయ, ఎగుమతి, దిగుమ తులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు. **మిథునం** : స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం. **కర్కాటకం** : రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం. **సింహం** : కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి. **కన్య** : బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది. **తుల** :మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. **వృశ్చికం** : క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, **ధనుస్సు** : ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం. **కుంభం** : మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. **మీనం** :నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం.

## ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!



శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

## చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూ నీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఎంపీటీసీ సభ్యురాలి భర్తపై హత్యాయత్నం

మేళ్లచెరువు : మేళ్లచెరువు ఎంపీటీసీ(2) సభ్యురాలు బత్తుల రమాదేవి భర్త నాగరాజుపై హత్యాయత్నం జరిగింది. బాధితుడి భార్య రమాదేవి, మేళ్లచెరువు ఎస్సై రవికుమార్ తెలిపిన కథనం ప్రకారం.. మేళ్లచెరువులో తన బాబాయి నాగసాంబయ్య ఇంటికి నాగరాజు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి వస్తుండగా.. వేపల మాధారం క్రాస్ రోడ్డు వద్ద అతనిపై కొందరు వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో నాగరాజు తలకు, చేతికి బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. నాగరాజుకు ఎన్నెస్పీకి చెందిన వారికి మధ్య కొంత కాలంగా స్థల వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో నాగరాజు హైకోర్టును ఆశ్రయించారు. నెల రోజుల నుంచి ఎమ్మార్పీఎస్‌కు చెందిన కొందరికి, నాగరాజుకు మధ్య ఇదే స్థలం విషయంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో పోలె దేవాతో పాటు మరికొంత మంది తన భర్తపై హత్యాయత్నం చేశారని పేర్కొంటూ రమాదేవి మేళ్లచెరువు ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు 11 మంది ఎమ్మార్పీఎస్ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. ఈ ఘటనా స్థలాన్ని డీఎస్పీ రమణా రెడ్డి సందర్శించారు. ఘటనపై విచారించారు. వివాదా స్పద స్థలం వద్ద పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

# 19న కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా



ఇందూరు : ఈ నెల 19న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ దీనిని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే తార్నాకలో జాబ్‌మేళాను నిర్వహించగా 23 వేల మంది నిరుద్యోగులు పాల్గొన్నారన్నారు. వీరిలో 5 వేల మందికి ఉద్యోగవకాశాలు లభించాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 19న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ 60 కంపెనీల ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొంటారన్నారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారందరు ఈ మేళాలో పాల్గొనవచ్చున్నారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీలు చదివిన వారికి ఆయా విభాగాల్లో ఉద్యోగాలు కల్పిస్తారని చెప్పారు. నిజామాబాద్‌తో పాటు కామారెడ్డి, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండు సమీపంలో గల హరిచరణ్ మార్వాడి హిందీ విద్యాలయంలో నిర్వహించే ఈ మేళాను కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభిస్తారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండు చేశారు. విమోచన దినంపై ప్రభుత్వం నోరు మెదపకపోవటం సరికాదని తెలిపారు. ఈ విషయమై 18న కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, రాజేశ్వర్, చందు, న్యాలం రాజు, బుస్సాపూర్ శంకర్, శ్రీనివాస్, మచల్ శ్రీనివాస్, రోషన్‌లాల్ బోరా, అమ్దాపూర్ రాజు, శివ, శివప్రసాద్, పటేల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ ఆస్పత్రి సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం



మహబూబ్‌నగర్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆకస్మికంగా పరిశీలించారు. విభాగాలు పరిశీలిస్తున్న క్రమంలో ప్రసూతి వార్డులోని ఆపరేషన్ థియేటర్‌లో ఒక ఉద్యోగి రూ.100 లంచం తీసుకున్నట్లు కలెక్టర్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లి అక్కడ పని చేస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషాలు చేస్తున్నారా? ఉద్యోగం నుంచి తీసివేస్తాం అని హెచ్చరించారు. నలుగురు సిబ్బంది ఉండగా వారిలో ఎవరు డబ్బులు తీసుకున్నారో తేల్చాలని, వారిపై చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇక్కడ పని చేస్తున్న నలుగురు సిబ్బందిని ఇతర విభాగాలకు మార్చాలని సూచించారు. అనంతరం వార్డులు పరిశీలిస్తుండగా కొన్ని మందులు వైద్యులు బయటికి రాసినట్లు రోగులు తెలిపారు. దీనిపై ఆయన పర్యవేక్షకులతో మాట్లాడారు. ఏ రోగిని కూడా మందులు కొనేందుకు బయటికి పంపించవద్దని, అవసరమైతే ఆస్పత్రిలోనే కొనుగోలు చేసి ఇవ్వాలని సూచించారు. సీటీ స్కాన్ కూడా బయటికి రాసిచ్చిన విషయాన్ని మరో రోగి బంధువు కలెక్టర్ దృష్టికి వెళ్లగా ఎవరూ స్కానింగ్‌లు బయటికి రాయొద్దని, 24 గంటలపాటు ఆస్పత్రిలోనే స్కానింగ్‌లు తీయాలని సూచించారు. ఒక్కసారిగా ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిపై బాధితులు ఫిర్యాదులు చేయడంతో జనరల్ ఆస్పత్రి అధికారులు సైతం కంగుతిన్నారు. సంబంధిత వైద్యులు, సిబ్బందిపై విచారణ నివేదిక ఇవ్వాలని చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ఆస్పత్రి అధికారులకు తెలిపి వెళ్లిపోయారు.

# పక్కాగా ఎంఆర్ టీకా కార్యక్రమం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ

కామారెడ్డి : జిల్లాలో మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పక్కాగా చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ అన్నారు. జిల్లాకేంద్రంలో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమ వివరాలను వెల్లడించారు. జిల్లాలో 2,36,892 మందికి టీకా వేయనున్నామన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్ల లోపు వయసు కల వారు టీకా వేయించుకోవాలన్నారు. 1187 పాఠశాలల్లో, 632 అంగన్‌వాడీకేంద్రాల పరిధిలో కార్యక్రమం జరగనుందన్నారు. జిల్లాలో 269 ఏఎన్‌ఎంలు, 792 ఆశా సిబ్బంది, 64 పర్యవేక్షకులు, 24 మంది వైద్యాధికారులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. దేవునిపల్లి పాఠశాలలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా ఉదయం 10గంటలకు చిన్నారులకు టీకా వేసే కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. బోర్లంలో మంత్రి పోచారం, జిల్లా పాలనాధికారి సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారి చంద్రశేఖర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, సంజీవరెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్‌ను విజయవంతం చేయాలి



కాచిగూడ : పార్టీలకు అతీతంగా స్వచ్ఛ భారత్‌ను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ కోరారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు తమ తమ ప్రాంతాల్లో పరిసరాల పారిశుద్ధ్యంలో భాగస్వాములు కావాలని కోరారు. పారిశుద్ధ్యంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశాన్ని నిర్వహించారని, తర్వాత ఏమైందో తెలియదన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో చాలా చోట్ల చెత్త పేరుకుపోయి దుర్గంధం వెలువడుతోందన్నారు. నగరంలో వేస్ట్‌మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని చేపట్టి రహదారుల పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. రైల్వేలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు.

రైల్వే స్టేషన్లు, ప్లాట్‌ఫారాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రయాణికులు సహకరించాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ... రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో ఈ నెల 16 నుంచి 31 వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పారిశుద్ధ్య లోపాలను సవరించుకుని ముందుకెళుతామన్నారు. కార్యక్రమంలో భాజపా శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి, డీఆర్‌ఎం అరుణ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళను మభ్యపెట్టి నగదు చోరీ

## మెట్‌పల్లి ఆంధ్రాబ్యాంకులో ఆగంతకుల చేతివాటం

మెట్‌పల్లి : మెట్‌పల్లి ఆంధ్రాబ్యాంకులో ఓ మహిళ నుంచి సినీఫక్కీలో నగదు కాజేసిన సంఘటన జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరపేటకు చెందిన శ్రీరాం సమాఖ్య మహిళా మండలి సభ్యురాలైన శ్రీరాం కవిత వారి ఖాతాలో రూ.లక్ష జమ చేద్దామని ఆంధ్రాబ్యాంకుకు వచ్చింది. ఉదయం బ్యాంకు తెరవగానే జమ చేసేందుకు చేతిలో డబ్బులు పట్టుకుని క్యూలో నిలబడింది. కొద్దిసేపటికి వెనుక నుంచి ఇద్దరు అపరిచిత వ్యక్తులు వచ్చారు. డబ్బులు పట్టుకున్న మహిళను పలకరించి డబ్బులు సరిచేసుకోమని నమ్మబలికి, ఆమె చేతిలోని నగదును తీసుకుని లెక్కపెడుతుండగా, అదే సమయంలో మరో వ్యక్తి ఆమెను మాటల్లో పెట్టాడు. ఇంతలో తొలుత డబ్బులు తీసుకున్న వ్యక్తి అందులో కొంత మొత్తాన్ని కాజేసి మిగతా డబ్బు ఆమెకు ఇచ్చాాడు. డబ్బులను బ్యాంకులో కడుతుండగా లెక్కపెడితే రూ.18,500లు తక్కువ రావడంతో అసలు విషయం తెలిసింది. ఇద్దరు అపరిచితులు డబ్బును కాజేశారని తెలుసుకున్న బాధితురాలు లబోదిబోమంది. ఈ సంఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. బ్యాంకు మేనేజరు వివేకానంద సీసీ కెమేరాల దృశ్యాలను పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు మహిళను మభ్యపెట్టి డబ్బు కాజేసిన దృశ్యాలు కనిపించాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# వర్గీకరణకు సమష్టి కృషి చేయాలి

తూప్రాన్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం దళితులందరు ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్ రమేశ్ పిలుపునిచ్చారు.

ఆయన తూప్రాన్‌లో మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంలో తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేసి రెండు రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా అక్టోబర్ 14వ తేదీన మరోమారు చలోఅమరావతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికైనా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎస్సీ వర్గీకరణకు ఆమోదం లభించేలా చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి, గజ్జెల భిక్షపతి, రాములు, జిల్లా బాధ్యులు నాగార్జున, నాగులు, పట్టణ అధ్యక్షుడు రమేశ్, నర్సింలు తదితరులున్నారు.

# 31 మంది మందుబాబుల పట్టివేత

కరీంనగర్ : కరీంనగర్‌లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 31 మంది మందుబాబులు పట్టుబడ్డారు. నగరంలోని రాంనగర్‌లో ట్రాఫిక్ పోలీసులు రెండు గంటల పాటు తనిఖీలు నిర్వహించగా.. మద్యం తాగి వాహనాలు నడుపుతూ 31 మంది పట్టుబడ్డారు. వీరందరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

తనిఖీల్లో ఏడు కార్లు, మిగతా 24 వాహనాలను స్వాధీనం చేసుకుని ఠాణాకు తరలించారు.

# ఆరోగ్యానికి చిరుధాన్యం

కంపసాగర్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు స్వయంగా ఉపాధి పొందడానికి కంపసాగర్ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) వారు మహిళలకు వివిధ రకాల విలువాధారిత ఉత్పత్తులపై, బిస్కెట్లు, కొవ్వొత్తులు, చేపల పచ్చడి, పేపర్ బ్యాగుల తయారీపై శిక్షణ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వరితో పాటు చిరు ధాన్యాలైన రాగులు, జొన్నలు, కొర్రలు, సజ్జలు ఆహారంగా తీసుకుంటారు. మన ఆరోగ్య పరిరక్షణలో చిరుధాన్యాల పాత్ర ఎంతో ఉంది. మన ముఖ్యమైన ఆహారం వరి అవటం వల్ల చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు జొన్నలు, కొర్రలు మొదలైన వాటిని తక్కువగా వాడుతారు. వీటిని ముఖ్య ఆహారంగా వాడే కొన్ని ప్రాంతాల్లో కూడా వాటి వాడకం క్రమేపి తగ్గుతుంది. చిరు ధాన్యాలతో ఉండే పోషక విలువలపై సరైన అవగాహన లేక అందుబాటులో తక్కువ ధరలో ఉన్నప్పటికి వాటిని సక్రమంగా తీసుకోకపోవడం వల్ల సరైన పోషక విలువలు తీసుకోలేకపోతున్నారు. చిరుధాన్యాలను నానబెట్టడం, మొలకెత్తించడం, ప్రక్రియల ద్వారా వాటిలో ఉండే సాధారణ పోషక విలువలతో పాటు అదనపు పోషక విలువలు కూడా లభిస్తాయి. చిరుధాన్యాలతో పిండి పదార్థాలతో పాటు శారీరక పెరుగుదలకు ఉపయోగపడే మాంసకృత్తులు, కాల్షియం, ఫాస్పరస్ శరీరానికి కావాల్సిన మోతాదులో ఉండటం వల్ల ఎముకలు దృఢత్వానికి సహకరిస్తాయి. ఇనుము తగు మోతాదులో ఉండటం వల్ల రక్తహీనతకు గురికాకుండా కాపాడుకోవచ్చు చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు. నేటి సమాజంలో పిల్లలు, యువత ఎక్కువగా బేకరీ పదార్థాలను తమ ఆహారపు అలవాట్లలో ముఖ్యమైన భాగం చేసుకోవడం వల్ల సరైన పోషక విలువలు శరీరానికి అందుబాటులో లేవు. బేకరీ ఉత్పత్తిలైన బిస్కెట్లు, కేకులు పఫ్‌లు మొదలైన పదార్థాలను మైదా పిండితో తయారు చేస్తారు. మైదా పిండితో ఎటువంటి పోషకాలు లభించవు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారి డాక్టర్

## ప్రారంభించిన కలెక్టర్ ఆమ్రపాలి



బాలసముద్రం : ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారి డాక్టర్ అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారు. వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో పాఠశాలలు, గురుకుల సంక్షేమ హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. హన్మకొండ లష్కర్‌బజార్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆమ్రపాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతి నుంచి ఉత్సాహవంతులైన విద్యార్థులను 5 మందిని చిన్నారి డాక్టర్ బృందంగా ఎంపిక చేస్తామన్నారు. ఒక టీచర్ పర్యవేక్షణలో వారు తోటి మిత్రులకు జ్వరం, జలుబు, కడుపునొప్పి లాంటి సమస్యలు తలెత్తితే వెంటనే మాత్రలు అందజేస్తారన్నారు. ఏ వయసు వారికి ఎలాంటి మోతాదు మాత్రలు అందించాలనే విషయంలో ఎంపిక చేసిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ కల్పిస్తామన్నారు. వైద్య చిట్కాలతోపాటు, వ్యక్తిత్వ వికాసం, సామాజిక అంశాలపై చిన్నారి డాక్టర్లు కృషి చేస్తారన్నారు. వారంలో ఒక రోజు అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక తరగతితులు నిర్వహిస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. 25 సెప్టెంబరు వరకు నిర్వహించే రూబెల్లా, తట్టు వ్యాక్సిన్లను 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసులోపు పిల్లలందరికీ వేయించాలన్నారు. బాల్య వివాహాలు జరిగినట్లు తమ దృష్టికి తీసుకొస్తే రూ.5 వేల రివార్డు అందజేస్తామని ప్రకటించారు. సమాచారం అందించిన మొదటి వ్యక్తికి మాత్రమే రివార్డు ఉంటుందన్నారు. పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు మాట్లాడుతూ.. ఆత్మరక్షణకు షీటీంలు ఉన్నాయని ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తేవాలన్నారు. ఇందుకోసం 94910 89257 వాట్సాప్ నంబర్‌కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్బన్ జిల్లా డీఈవో శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. చిన్నారి డాక్టర్ అనే కార్యక్రమం ద్వారా అనారోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి హరీశ్‌రాజ్ మాట్లాడుతూ.. 2020 నాటికల్లా మీజిల్ రూపుమాపడం కోసం పలు రకాల వ్యాక్సిన్లను అందిస్తున్నామన్నారు. ఎలాంటి అపోహలు లేకుండా వ్యాక్సిన్లు వేయించవచ్చని చెప్పారు. అనంతరం కలెక్టర్ ఆమ్రపాలి చేతుల మీదుగా చిన్నారి డాక్టర్లకు వైద్య కోటు అందించారు. పాఠశాల ఆవరణలో సీపీతో కలిసి మొక్కలు నాటారు. షీటీం బృందం ఆత్మరక్షణ కోసం తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిరాజు శైలజ, హన్మకొండ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అవిర్నేని సంపత్‌రావు, ఎస్ఎంవో ప్రగత్, డీఐవో శ్యామల నీరజ, జీసీడీవో రమ, ఏఎంవో మనోజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



బయ్యారం : ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న రెండు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలను బయ్యారం పోలీసులు పట్టుకున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లల చోరీలకు పాల్పడుతున్న వ్యక్తితోపాటు సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి దొంగలముఠా వివరాలను వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందు మండలం సుదిమళ్లకు చెందిన కందుకూరి అనిల్‌కుమార్ ఎలక్ట్రికల్ డిప్లొమా చేసి ఎలక్ట్రికల్ దుకాణంలో కొంతకాలం పనిచేశాడు. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఉండే విలువైన రాగిని దొంగిలించడం ప్రారంభించాడు. ఇతనితోపాటు ఇల్లెందు మండలం మర్రిగూడేనికి చెందిన కుంజ శేఖర్ సాయంతో మహబూబాబాద్, వరంగల్, భద్రాదికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని గ్రామాల్లో సుమారు 59విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను చోరీ చేసి కాపర్ దొంగిలించాడు. ఈ తీగను తీయడానికి ప్రత్యేక పరికరాన్ని తయారు చేసుకొని చోరీ చేసిన కాపర్‌తీగను బిల్లలుగా మార్చి అమ్మకాలు చేపట్టడం ప్రారంభించాడు. తనసొంత ఆటోలో ఈ కాపర్ బిల్లలను తరలిస్తూ విక్రయిస్తున్నాడు. ఈ నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తున్న గార్ల ఎస్సై వంశీధర్ అనుమానాస్పదస్థితిలో ఆటో కనిపించింది. దీంతో ఆటోను నిలిపి పరిశీలించగా దొంగతనంగా తరలిస్తున్న సుమారు 6క్వింటాల కాపర్ బిల్లలు కనిపించాయి. దీంతో ఎస్సై వంశీధర్ ఆటోను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై విచారించగా నాలుగు జిల్లాల్లో 59విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను చోరీ చేసినట్లు వెల్లడైంది. వారి నుంచి సుమారు రూ.3లక్షల విలువైన 6క్వింటాల కాపర్‌బిల్లలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. కాపర్‌వైర్‌ను తరలిస్తున్న అనిల్‌కుమార్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కుంజ శేఖర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై మహబూబాబాద్ జిల్లాలో 22చోరీ కేసులు, ఖమ్మంలో 6కేసులు, భద్రాద్రి కొత్తగూడెంలో 30కేసులు, వరంగల్ జిల్లాలో ఒక చోరీ కేసు... ఇలా మొత్తం 59చోరీ కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో డీఎస్పీ రాజమహేంద్ర నాయక్, గార్ల, బయ్యారం సీఐ సాంబయ్య, ఎస్సై వంశీధర్, సిబ్బంది ఉన్నారు.

చెడు వ్యసనాలకు బానిసై సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన దాట్ల మధుసూదన్ చెడు వ్యవసనాలకు అలవాటుపడి సెల్ దొంగతనాలను ప్రారంభించాడు.




# సుఖ సంతోషాలే ఆయుష్కారకాలు

ఆయుష్షును పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...!నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షును పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే...జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు.

జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షును క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్ధంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం(పాజిటివ్ థింకింగ్)తో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి.

మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హోవర్డ్ ఎస్. క్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు.

660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు క్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు.

కాబట్టి ఇలాంటి వారు తమ శరీర బరవుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటున్నారు వైద్యులు. అలాగే ధూమపానం, మద్యపానం చేయకుండా నియమానుసారం వ్యాయామంతో బాటు ఆహారం కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు.

# క్యాన్సర్‌ను నిరోధించడం ఎలా?



క్యాన్సర్ మానవులు మరణానికి ప్రధాన కారణాలలో ఒకటి. క్యాన్సర్ వ్యాధి వస్తే ప్రాణాలు పోవడం ఖాయమనే భావన చాలామందిలో ఉంది. అయితే వ్యాధిని ముందుగా గుర్తిస్తే దాని నుంచి బయటపడటం సాధ్యమేనని అంటున్నారు వైద్యులు. క్యాన్సర్ అంటే ఒకప్పుడు చికిత్సే లేని రాచపుండు. కానీ ఇప్పుడు క్యాన్సర్ గురించి అంతగా భయపడాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. చిన్నపాటి జాగ్రత్తలతో అసలు రాకుండా కూడా నివారించడం సాధ్యమే అవుతుంది. సిగట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం, మద్యం తీసుకోవడం మానేయడం, మంచి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకుంటే క్యాన్సర్ రిస్కు ఎంత ఉన్నా దాన్ని చాలావరకు జయించినట్టే. వంశంలో ఎవరైనా క్యాన్సర్ పేషెంట్లు ఉన్నవాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకోవడంతో పాటు అవసరమైన పరీక్షలు చేయించుకుంటే ఒకవేళ క్యాన్సర్ ఉన్నా మొదట్లోనే దాని మూలంతో సహా పెకిలించడం సాధ్యం అవుతుంది. క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత సులువుగా నయం చేయవచ్చన్నది మరువకూడదు.

**1. బ్రోకలీ తినండి:** బ్రోకలీ క్యాన్సర్ నిరోధించడానికి సమర్థవంతంగా పనిచేసే సూపర్ ఫుడ్స్ లో ఇది ఒకటి. దాని ఖఅఆఝతీఎఆఅశీ-స్త్రవఅఆఎ నాశనం అయినప్పటికీ, ఇది మైక్రోవేవ్ బ్రోకలీ సిఫార్సు లేదు. ఉడికించి లేదా ఆవిరి పట్టించి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది.

**2. మీ మీల్స్ వెల్లుల్లి జోడించండి:** వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణములను కలిగి ఉంది. ఇది రోగనిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది మరియు క్యాన్సర్ నివారించడానికి సహాయం చేస్తుంది. అనేక అధ్యయనాలు వెల్లుల్లి విశేషంగా కడుపు క్యాన్సర్ ను నిరోధిస్తుంది.

**3. కొన్ని వ్యాయామాలు:** ఎటువంటి వ్యాయామం లేకుండా, చురుకుదనం లేని జీవన శైలి క్యాన్సర్ కు దారితీస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది మరియు శరీరం రసాయనాలు, ఎంజైమ్లు మరియు హార్మోన్లు నియంత్రణ సహాయపడుతుంది.

**4. గాఢ నిద్ర:** మానవ శరీరం అన్ని పనులు సరిగ్గా పనిచేయడానికి రోజూ కనీసం 8గంట సమయం నిద్ర అవసరం. రెగ్యులర్ గా సరైన నిద్రవల్ల ఒక ఆరోగ్యకరమైన ఎండోక్రైన్ వ్యవస్థ మరియు క్యాన్సర్ పోరాడేందుకు దాని సామర్థ్యం నిర్వహించడంలో సహాయం చేస్తుంది. ఇది కూడా ఒక ఆరోగ్యకరమైన ఎండోక్రైన్ వ్యవస్థ ప్రోత్సహించడానికి పూర్తి చీకటి లో నిద్ర అవసరం.

**5. ప్రాసెస్డ్ ఫుడ్స్ నివారించండి:** అనేక అధ్యయనాల ప్రకారం ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు చక్కెర గణనీయంగా ఉన్న ఆహారాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని తేలింది. అన్ని హెల్తీ డైయట్ ను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండి క్యాన్సర్ తో పోరాడా గుణాలు కలిగి ఉంటుంది.

**6. గుడ్లు:** క్యాల్షియం సప్లిమెంట్ తో పాటు విటమిన్ డి. పుష్కలంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల పెద్దప్రేగు పాలిప్స్ (పెద్ద ప్రేగు క్యాన్సర్) కారకాలను తగ్గిస్తుంది.

**7. నీరు:** మీరు బాత్రూంలో కు వెళ్ళిన ప్రతిసారీ, నీరు ఒక గ్లాసు త్రాగడం వల్ల బ్లాడర్ క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చని 1996 లో మెడిసిన్ న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ప్రచురించిన ఒక అధ్యయనం లో ప్రేర్కొనబడినది. ప్రతి రోజు నీటి ఆరు 8-ఔన్సు గ్లాసెస్ త్రాగే పురుషుల శరీరంలో పిత్తాశయ క్యాన్సర్ వ ప్రమాదం సన్నగిల్లిందని కనుగొన్నారు. మరొక అధ్యయనంలో మహిళలు 45 శాతం తమ ప్రమాదాన్ని తగ్గించడంలో నీరు బాగా సహాయపడిందని పెద్ద ప్రేగు క్యాన్సర్ బారీ నుండి విముక్తి పొందారని కనుగొనబడింది.

**8. గ్రీన్ టీ:** ఒక టీ అలవాటు పడుతుంది. గ్రీన్ టీ యొక్క వైద్యం శక్తులు వేల సంవత్సరాలుగా ఆసియా విలువ జరిగింది. వెస్ట్ లో, కొత్త పరిశోధన ఇది క్యాన్సర్లు వివిధ అలాగే గుండె వ్యాధి వ్యతిరేకంగా రక్షిస్తుంది చెబుతాడు. కొంతమంది శాస్త్రవేత్తలు EGCG అని గ్రీన్ టీ లో ఒక రసాయన ఎప్పుడూ కనుగొన్నారు అత్యంత శక్తివంతమైన anticance కాంపౌండ్స్ ఒకటిగా ఉంటుంది భావిస్తున్నారు.

**9. చేపలు:** ఆస్ట్రేలియన్ పరిశోధకల అధ్యయనం ప్రకారం వారానికి రెండు మూడు సార్లు చేసులు తిన్న వారికి దాదాపు రక్త క్యాన్సర్, మైలోమా, మరియు హాడ్జికిన్స్ లింఫోమా అభివృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఇతర అధ్యయనాల ప్రకారం మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ యొక్క ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**10. అధిక క్రొవ్వులను తగ్గించండి:** అధిక కొవ్వు జంతు ప్రోటీన్ తగ్గించి ఆలివ్స్ ను తీసుకోవడం ఉత్తమం. అధిక క్రొవుఉన్న మాసాంహారం తిన్నమహిళల్లో హాడ్జికిన్స్ లింఫోమా అభివృద్ధి చెంది 70 శాతం మందిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉందని కనుగొన్నారు. కాబట్టి, తక్కువ కొవ్వు ఉన్నది తినడం మంచిది. క్రొవ్వు అదికంగా ఉండే జంతు మాంసం తినడం కంటే చేపలు, పౌల్ట్రీ ఉత్పులు తినడం, ఆలివ్ నూనె వాడడం చాలా ఆరోగ్యకరం.

# గుండెదడగా ఉందా...? అయితే ఇవి తినండి...



సాధారణంగా గుండె యొక్క స్పందనలను మనం గుర్తించలేము. గుండె దడను ఇంగ్లీష్ లో పాల్పిటేషన్స్ అని వ్యవహరిస్తారు. గుండె దడ అనగా తన గుండె తనలో వేగముగా కొట్టుకొంటున్నట్లు తోచుట. సాధారణంగా ఆందోళనగా ఉన్నప్పుడు, వ్యాయామం తరువాత కొందరిలో ఇది కొంతసేపు ఉంటుంది. గుండెదడ చాలాకాలంగా నిరంతరంగా కొనసాగేటట్లయితే దానివలన వచ్చే వ్యాధుల గురించి ఆలోచించాలి. వైద్యులను సంప్రదించి, మొదటి దశలోనే తగిన చికిత్స చేయించుకోవాలి. గుండెదడకు కారణాలు పరిశీలించండి. 1. మానసిక ఒత్తిడి: మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైన సమయంలో గుండెదడ వస్తుంది. 2. రక్తహీనత: దీనివలన శరీర కణజాలానికి ప్రాణవాయువు సరఫరా తగ్గి, దానిమూలంగా ఆయాసం, గుండెదడ వస్తాయి. ముఖ్యంగా అధిక శ్రమ చేసినప్పుడు వీటిలో గుండెనొప్పి కూడా వచ్చే అవకాశం వుంటుంది. 3. విటమిన్ లోపాలు: విటమిన్ బి లోపం వల్ల వచ్చే బెరిబెరి అనే వ్యాధిలో కూడా గుండెదడ రావచ్చు. 4. థైరాయిడ్ గ్రంధి వ్యాధులు: థైరాయిడ్ గ్రంధి ఎక్కువగా పనిచేసే హైపర్ థైరాయిడిజం లో అనూహ్యమైన రీతిలో బరువు తగ్గి, విరేచనాలు, ఆకలి ఎక్కువగా వేయడం, గుండెదడ కనిపిస్తాయి. 5. మెనోపాజ్ సమస్యలు: కొందరు స్త్రీలలో బహిష్టులాగిపోయే దశలో హార్మోన్ ల విడుదలలో లోపం ఏర్పడడం వలన రక్తప్రసరణ గతి తప్పి గుండెదడ ఏర్పడుతుంది. 6. మందుల దుష్ఫలితాలు: ఉబ్బసం కోసం వాడే కొన్ని మందులు గుండెదడను కలిగించే అవకాశం వుంది. 7. గుండె జబ్బులు: గుండె కవాటాలు వ్యాధిగ్రస్తమవడం, గుండె కండరాలు బలహీనమవడం వంటి స్థితులలో గుండెదడ రావచ్చు ప్రతి రోజూ క్రమం తప్పకుండా కొంత సేపు నడుస్తుంటే.. గుండె ఆరోగ్యముగా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. కేవలం నడక మాత్రమే కాదు. ఆహారంలో చేసుకునే చిన్న చిన్న మార్పులు కూడా గుండెను ఆరోగ్యముగా ఉంచేందుకు తోడ్పడతాయి. అలాంటివే ఈ జాగ్రతలన్ని. వీటిల్లో కనీసం కొన్నింటినైనా ఆచరించగలిగితే మీకు మీరు మేలు సుకున్నవారవుతారు.



**నిమ్మరసం :** గ్లాస్ గోరువెచ్చని నీటిలో మూడు చెంచాల తేనె, నిమ్మరసం వేసుకొని పరగడుపున తాగితే శరీరంలోని మలినాలన్నీ వెలుపలకి వచ్చేస్తాయని పెద్దవాళ్ళు చెబుతుంటారు.

ఇలా చేయడం వల్ల గుండెకు లాభం చేకూరుతుంది. గుండె ఆరోగ్యముగా, పటిష్టంగా ఉంచడంలో తేనె దివ్యఅవుశుధంలగా పనిచేస్తుంది.

కాబట్టి ఇకనుంచైనా తేనె కలిపిన నిమ్మరసాన్ని రోజు తప్పనిసరిగా తాగడం అలవాటు చేసుకోండి.




***యాలకులు:*** యాలకుల పొడి వేసిన టీ తాగుతున్న కూడా గుండెదడ తగ్గుతుంది



**ద్రాక్ష:** గుండెదడను దూరం చేయడంలో ద్రాక్షకు తిరుగులేదు. వీటిలోని పాలీఫేనాల్స్ అందుకు కారణం. అలాగే.. నల్లద్రక్షను కార్డియో ప్రొఎక్టర్స్ అంటాం. ఇవి బ్లడ్ గడ్డ కట్టకుండా కాపాడుతాయి. ద్రాక్ష లభించే కాలంలో ఎక్కువుగా తీసుకూవడం మర్చిపోకండి.



**బొప్పాయి:** గుండె ఆరోగ్యానికి మేలుచేసే మరో పండు బొప్పాయి. రోజు పరగడుపున చిన్న బొప్పాయి ముక్క తీసుకొని చూడండి ఎంతో మార్పూ కనిపిస్తింది.



***వెల్లుల్లి:*** గుండె చుట్టూ కొవ్వు చేరకుండా నివారించడంలో వెల్లుల్లి భాగా పనిచేస్తుంది. అందుకే రోజు అర టేబుల్ స్పూన్ వెల్లుల్లి పొడిని తప్పనిసరిగా తీసుకోవాలి. దీన్ని ఇష్టపడని వారు ఆహరం లో వెల్లుల్లి చేర్చుకుంటే సరిపోతుంది.



***హెర్బల్ టీ:*** వారంలో కనీసం రెండు, మూడు సార్లు అయిన హెర్బల్ టీ తాగాలి. ఎందుకంటె.. ఈ టీ లో కేఫినే ఉండదు కాబట్టి గుండెకు మేలు చేస్తుంది.

## బ్రౌన్ రైస్ తింటే బరువు తగ్గడం కాయం...!

దక్షిణ భారతదేశంలో ప్రధానంగా ఆంధ్రదేశంలో సాధారణంగా అందరూ తినే ముఖ్యమైన ఆహారం అన్నం. ప్రతి రోజూ తినే అన్నం గురించి, దానికోసం వాడే బియ్యం గురించి ఆలోచించం మనం. అంటే దానిలోని పోషక విలువల గురించీ ఆలోచించం. సాధారనంగా అందరూ ఆలోచించేది అన్నం అందంగా, తెల్లగా, విడివిడిలాడుతూ కనబడుతోందా లేదా అని మాత్రమే. అయితే కంటికి ఇంపుగా అన్నాన్ని తయారుచేస్తే అందులో ఉన్న పోషక విలువలు పోతున్నాయి. బ్రౌన్ రైస్ (దంపుడు బియ్యం)తో వండిన అన్నం కంటికి ఇంపుగా ఉండదు.కానీ ఒంటికి మాత్రం ఖచ్చితంగా మంచిది. బియ్యాన్ని పాలిష్ చేసి, ఆకర్షణీయంగా చేసే పద్ధతిలో అందులోని జీవ పదార్థం, ఆరోగ్య రక్షణకి ఎంతగానో అవసరమైన బీ-కాంప్లెక్స్ విటమిన్లు పోతున్నాయి. అయితే కావాలని కోరుకున్నా, ఇప్పుడు పట్టణాలలో దంపుడు బియ్యం కనపడ్డం కష్టం. పాలిష్ చెయ్యని గోధుమలతో తయారైన బ్రౌన్ బ్రెడ్ మాత్రం దొరుకుతోంది. దాని విలువని ప్రజలు గుర్తిస్తున్నారు.

పెద్ద ప్రేగు క్యాన్సర్ నుండి రక్షణ కల్పిస్తుంది : గోధుమరంగు బియ్యంలో ఉన్న సెలీనియం పెద్ద ప్రేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గిస్తుందని తెలుస్తుంది. బియ్యంలో పెద్ద మొత్తంలో ఉన్న పీచు జీర్ణవాహికలో క్యాన్సర్ కారక రసాయనాల బయటకు పంపుతుంది, ఈ రకంగా పెద్ద ప్రేగు క్యాన్సర్ నుండి కాపాడుతుంది. **రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది** : గోధుమ రంగు బియ్యంలో ఉండే ఫైటోన్యూట్రిఎంట్ లిగ్నాన్ రొమ్ము క్యాన్సర్, గుండెజబ్బులను అడ్డుకోవడంలో సహయపడుతుంది. వయసు మళ్ళిన మహిళలపై జరిపిన అధ్యయనంలో బ్రౌన్ రైస్ వంటి ధాన్యాహారాన్ని తినడం వలన ఎంటరోల్యాక్టోన్ స్థాయిని పెంచుతుందని, దీని వలన రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువని తెలుస్తుంది. కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది : బ్రౌన్ రైస్ ఊకలో లభ్యమయ్యే నూనె కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని పేరు పొందింది. బ్రౌన్ రైస్ లో ఉండే పీచు కూడా ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది.

**గుండె జబ్బుల నుండి రక్షిస్తుంది :** పీచు సమృద్ధిగా ఉండటం వలన బ్రౌన్ రైస్ గుండె జబ్బులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. టెంపుల్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు బ్రౌన్ రైస్ తిన్నందున రక్తపోటును తగ్గించటంతో పాటుగా ధమనులలో ఫలకం చేరే స్థాయిని తగ్గించి, గుండె జబ్బులు వృద్ధి చెందకుండా కాపాడుతుందని కనుగొన్నారు. శరీర బరువును సాధారణంగా ఉంచుతుంది : బ్రౌన్ రైస్ లో పీచు సమృద్ధిగా ఉన్నందున, మీరు అదనపు క్యాలరీలు తీసుకోకుండా చూడటమే కాక ఎక్కువసేపు నిండుగా ఉన్నట్లుగా అనిపించేట్టుగా చేసి ఎక్కువగా తినే అవకాశాలను తగ్గిస్తుంది. హార్వర్డ్ పరిశోధకుల అధ్యయనాలలో తేలిందేమిటంటే పీచు ఎక్కువగా ఉండే బియ్యం తినే మహిళల శరీర బరువు దాదాపుగా సాధారణంగా ఉంటుంది.

**మలబద్ధకాన్ని నివారిస్తుంది** : పీచు సమృద్ధిగా ఉన్నందున జీర్ణవ్యవస్థకు బ్రౌన్ రైస్ ఎంతో ప్రయోజనకారి. ఇది ప్రేగులలో ఆరోగ్యకర కదలికలను ప్రోత్సహించి మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రక్తంలో చక్కరను నియంత్రిస్తుంది : బ్రౌన్ రైస్ లో ఉన్న పీచు రక్తంలో చక్కర స్థాయిని నియంత్రించి టైపు 2 రకం డయాబెటిస్ ను నిర్వహించడంలో సహాయం చేస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది** : ఎముకల ఆరోగ్యాన్ని నిర్వహించడానికి అవసరమైన మెగ్నీషియం బ్రౌన్ రైస్ లో సమృద్ధిగా ఉంది. ఒక కప్పు బ్రౌన్ రైస్ లో దాదాపు 21% మెగ్నీషియం దొరుకుతుంది. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి, వేరొక అత్యవసర పోషకం కాల్షియంను గ్రహించడానికి కూడా అవసరం.

# చిత్రభాను



## భాగమతికి గుమ్మడికాయ!

బాహుబలి ది కన్‌క్లూజన్ తర్వాత కొత్త చిత్రాల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్నది అనుష్క. మహిళా ప్రధాన చిత్రాలు, విలక్షణ కథాంశాల వైపు మొగ్గుచూపుతున్నది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం భాగమతి. అశోక్.జి దర్శకత్వం వహిస్తున్నారు. యు.వి. క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయినట్లు నిర్మాతలు ప్రకటించారు. సినిమాకు సంబంధించిన మరిన్ని కొత్త విషయాల్ని త్వరలో వెల్లడిస్తామని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. సూపర్ నేచురల్ టెక్నో థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆధునిక యువతిగా, శక్తివంతమైన మహిళగా అనుష్క పాత్ర భిన్న పార్శ్వాల్లో సాగనున్నట్లు సమాచారం. దాదాపు యాభై కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆది పినిశెట్టి, ఉన్నిముకుందన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని సమకూర్చుతున్నారు. తెలుగుతో పాటు తమిళంలో ఏకకాలంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.



## హీరోయిన్ ప్రియమణి పెళ్లి సందడి

సౌత్ బ్యూటీ ప్రియమణి పెళ్లి సందడి మొదలైంది. మరో వారంలో ఆమె తను కోరుకున్న ప్రియుడిని పెళ్లాడబోతోంది. ఆగస్టు 25న ప్రియమణి-ముస్తఫారాజ్ వివాహం జరుగబోతోంది. పెళ్లి వేడుక ప్రైవేట్ కార్యక్రమంగా జరుగబోతోంది. అయితే వెడ్డింగ్ రిసెప్షన్ సినీ ప్రముఖుల సమక్షంలో గ్రాండ్ గా జరుగబోతోంది. వెడ్డింగ్ సెర్మనీ మూడు రోజుల పాటు జరుగబోతోంది. మొహందీ, సంగీత్, కాక్ టెయిల్ పార్టీ, రిసెప్షన్ వేడుక ఒకదాని వెనక ఒకటి జరుగనున్నాయి. ఇప్పటికే సినిమాలకు వీలైనంత దూరంగా ఉంటున్న ప్రియమణి పెళ్లి తర్వాత పూర్తిగా సినిమాలు మానేస్తుందని సమాచారం. గత ఐదేళ్లుగా ప్రియమణి-ముస్తఫా రాజ్ ప్రేమించుకుంటున్నారు. ముస్తఫా రాజ్ ఈవెంట్ మేనేజ్మెంట్ బిజినెస్ రన్ చేస్తున్నారు. ఓసారి ఐపీఎల్ మ్యాచ్‌లో ముస్తఫా పరిచయం అయ్యాడు. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ముస్తఫా యాటిట్యూడ్, అతడి నిజాయితీ, సెన్సాఫ్ హ్యూమర్ నాకు బాగా నచ్చింది అందుకే అతని ప్రేమలో పడిపోయాను అని ప్రియమణి గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. 2016 మే 27వ తేదీన ప్రియమణి-ముస్తఫా రాజ్ ఎంగేజ్మెంట్ జరిగింది. ఎంగేజ్మెంట్ తర్వాత పెళ్లి కోసం సంవత్సరకంటే ఎక్కువ గ్యాప్ తీసుకున్నారు. ఈ ఐదేళ్ల పరిచయంలో ఎలాంటి విబేధాలు, మనస్పర్థలు లేకుండా వీరి రిలేషన్ కొనసాగుతుండటం విశేషం.

# మసాలా పెంచిన 'బిగ్ బాస్'







తెలుగు 'బిగ్ బాస్' షో రాను రాను ఆసక్తిలేకుండా సాగుతుందనే విమర్శలు రావడం, గత వారం రేటింగ్ కూడా కాస్త తగ్గడంతో షో నిర్వాహకులు రూటు మార్చారు. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా నవదీప్‌ను రప్పించడంతో పాటు.... లగ్జరీ బడ్జెట్ టాస్క్‌లో మసాలా పెంచారు. బిగ్ బాస్ స్టార్ హోటల్ పేరుతో ప్రస్తుతం కొత్త టాస్క్ రన్ అవుతోంది. ఇందులో నవదీప్, దీక్ష గెస్టులుగా ఉండాలని, ఇతర బిగ్ బాస్ ఇంటి సభ్యులంతా హోటల్ సిబ్బందిగా ఉండాలని బిగ్ బాస్ ఆదేశించారు. ప్రిన్స్‌ను హోటల్ మేనేజర్‌గా, కార్తీక, హరితేజలను చెఫ్‌లుగా, ముమైత్ ఖాన్‌ను పర్సనల్ అసిస్టెంటుగా, శివ బాలాజీ, ఆదర్శ్, ధనరాజ్, అర్చన వెయిటర్లుగా నియమించారు.

అయితే నవదీప్, దీక్ష పంత్‌లను ప్రత్యేకంగా పిలిచిన బిగ్ బాస్.... హోటల్ సిబ్బంది చిరాకు పడేలా, తాము ఈ పనులు చేయము అనేలా వారిని విసిగించాలంటూ సీక్రెట్ టాస్క్ ఇచ్చారు. దీంతో ఆ ఇద్దరూ రెచ్చిపోయి ప్రవర్తించారు. హోటల్ సిబ్బందికి విసుగు తెప్పించడంలో భాగంగా నవదీప్ దారుణంగా ప్రవర్తించాడు. అర్చనను పిలిచి కాళ్లకు మసాజ్ చేయించుకున్నాడు. తాను అర్ధనగ్నంగా మారుతానని, థాయ్ మసాజ్ చేయాలని డిమాండ్ చేశాడు. తన కాలి బ్రొటన వేలుపై ఉన్న వెంట్రుకలను అర్చన తన పంటితో పీకాలని ఆదేశించాడు. అయితే తాను పంటితో మీ కాలి వెంట్రుకలను పీకలేనని అర్చన తేల్చి చెప్పింది. ఇక ధనరాజ్, ఆదర్శ్, శివ బాలాజీలలో ఎవరైనా అర్ధనగ్నంగా మారి తనకు సేవలు చేయాలని నవదీప్ కోరగా.... అందుకు తమ హోటల్ రూల్స్ ఒప్పుకోవని మేనేజర్ ప్రిన్స్ తేల్చి చెప్పారు. ఇయర్ బడ్స్ ఉపయోగిస్తే తన చెవి నొప్పి పుడుతుందని, అందుకు ఎవరైనా వచ్చి వారి నాలుకతో తన చెవి క్లీన్ చేయాలని నవదీప్ ఆదేశించాడు. ఇలా దారుణమైన కోరికలు కోరుతూ నవదీప్ హోటల్ సిబ్బందిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. నవదీప్ రేంజిలో కాక పోయినా.... దీక్ష ప్రవర్తన కూడా అదే స్థాయిలో సాగింది. శివ బాలాజీ, ధనరాజ్‌లతో మసాజ్ చేయించుకుంది. వారు ఒంటిపై బట్టలు లేకుండా కేవలం టవల్ మాత్రమే కట్టుకుని తనకు మసాజ్ చేయాలని కోరింది. శివ బాలాజీ, ధనరాజ్ మోకాళ్ల వరకు మసాజ్ చేస్తుంటే..... తన తొడలపై సైతం మసాజ్ చేయాలంటూ వారు ఇబ్బంది పడేలా ప్రవర్తించింది. అయితే గెస్టులు ఏ మాత్రం ఇబ్బంది పడకుండా వారికి సేవలు చేస్తూ, వారు అడిగిన గొంతెమ్మ కోరికలు తీరుస్తూ.... వారు మెప్పు పొంది ఎక్కువ స్టార్ రేటింగ్ సాధిస్తేనే ఇంటి సభ్యులు ఈ టాస్కులో గెలుపొందుతారు. వచ్చే వారం బిగ్ బాస్ ఎలిమినేషన్ నుండి సురక్షితులు కావాలంటే..... హోటల్ సిబ్బంది ఇబ్బంది పడేలా తాము ఈ పనులు చేయలేము అనే స్థాయికి వాళ్లను తీసుకెళ్లాలని బిగ్ బాస్ నవదీప్, దీక్షలకు సూచించారు. దీంతో ఎలిమినేషన్ నుండి సురక్షితులు అయ్యేందుకు హోటల్ సిబ్బంది వారి పట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నారు.

## ఒక్క పాటలోనే...

# 8 సీన్లు కట్ చేసిన సెన్సార్



గ్యాంగ్ వార్, మాఫియా వంటి కథల నేపథ్యంలో బాలీవుడ్ లో ఎన్నో సినిమాలు తెరకెక్కాయి. చాలా వరకు సినిమాలు సూపర్ హిట్ సక్సెస్ సాధించాయి కూడా. రియాలిటీ కోసం ఇలాంటి సినిమాల్లో రేప్ సీన్లను, హత్యలను కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తుంటారు. ఇక ఇలాంటి ప్రతి సినిమాలోనూ బ్రోతల్ హౌజ్ అనే ఓ చిన్న ఎలిమెంట్ ఖచ్చితంగా ఉండనే ఉంటుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నవాజుద్దిన్ సిద్దిఖీ సినిమా 'బాబు మొషాయ్ బందూక్ బాజ్' సినిమాలో కూడా ఇలాంటి సీన్లు బాగానే ఉన్నాయి. అందుకే పాపం సెన్సార్ వాళ్ళు ఎడతెరిపి లేకుండా ఎడిటర్లు గామాఎరి సినిమాని 48 కట్లతో "ఎడిట్ చేసి పారేశారు" ఏకంగా 48 కట్స్ చెప్పి ఏ సర్టిఫికేట్ జారీ చేయడంతో ఆ చిత్ర నిర్మాత, దర్శకులు షాకయ్యారు.నిహ్లానీ దెబ్బకు బాబు మొషాయ్ టీం కు మైండ్ బ్లాక్ అయింది. ఈ కట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం అభ్యంతరకర షాట్స్ మాత్రమే తొలగించమని సూచించామని, సీన్స్ ను తీసివేయలేదని సెన్సార్ బోర్డ్ చెప్పింది.

# న్యాయస్థానానికి హాజరైన కేంద్ర మంత్రి



హైదరాబాద్ : కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఎర్రమంజిల్‌లోని నాల్గో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయస్థానంలో విచారణకు హాజరయ్యారు. 2014లో సాధారణ ఎన్నికల సమయంలో హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ ప్రాంతంలో భాజపా ఆధ్వర్యంలో వూరేగింపు తీశారు.

ర్యాలీకి అనుమతి తీసుకున్న దానికంటే అధిక సంఖ్యలో జనాన్ని సమీకరిం చడంతో నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదైంది. ఆ కేసు విచారణలో భాగంగా కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి న్యాయ స్థానానికి వచ్చారు. ఆ కేసు వివరాలు తెలుసు కున్న న్యాయమూర్తి తదుపరి విచారణను ఆగస్టు 30కి వాయిదా వేసినట్లు తెలిసింది.

అప్పటి వరకు న్యాయస్థానంలోనే ఉన్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ విచారణ అనంతరం వెళ్లిపోయారు. కేంద్రమంత్రి, ఎమ్మెల్యే న్యాయ స్థానానికి రావడంతో పంజాగుట్ట పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్ మారథాన్ ఈనెల 19, 20 తేదీల్లో

హైదరాబాద్ : హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ, భారతీ ఎయిర్‌టెల్ సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహించే ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్- 2017ను ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు భారతీ ఎయిర్‌టెల్ తెలుగు రాష్ట్రాల సీఈవో వెంకటేష్ విజయరాఘవన్, ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్ రేస్ డైరెక్టర్ అభిజిత్ మాధుర్కర్ వెల్లడించారు. బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో విలేకరులతో మాట్లాడారు. మారథాన్‌ను పీపుల్స్ ప్లాజా నుంచి గచ్చిబౌలిలోని స్టేడియం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. 19న 5కే పరుగు, 20న 10కే పరుగు, హాఫ్ మారథాన్(21.1కే), ఫుల్ మారథాన్ (42.2కే) నిర్వహిస్తామన్నారు. నాలుగు విభాగాలుగా నిర్వహించే కార్యక్రమంలో ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న 20 వేలకు పైగా ప్రజలు పాల్గొంటారన్నారు. వీరిలో 3,500కు పైగా రన్నర్లు వివిధ నగరాల నుంచి పాల్గొంటున్నారన్నారు.

ప్రజల్లో సామాజిక చైతన్యం పెంచడంతో పాటు స్వచ్ఛంద సంస్థలకు నిధులు సేకరించే ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. 5కే రన్‌ను ఫన్ రన్‌గా, మారథాన్, హాఫ్ మారథాన్, 10కే రన్ విభాగాలలో స్త్రీ, పురుషుల విభాగాల్లో విజేతలకు రూ.7.2 లక్షలను నగదు బహుమతిగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. దారిపొడవునా 26 హెల్త్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యధిక ఉద్యోగులు పాల్గొన్న కార్పొరేట్ సంస్థకు కార్పొరేట్ ట్రోఫీ అందజేస్తామన్నారు.ఈ సందర్భంగా ట్రోఫీని ఆవిష్కరించారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ వ్యవస్థాపకుడు రాజేష్ వెచ్చా పాల్గొన్నారు.

## న్యూజిలాండ్ వేదికగా
# అండర్-19 ప్రపంచకప్

దిల్లీ: అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ప్రకటించింది. న్యూజిలాండ్ వేదికగా 2018 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 3 వరకు ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు ఐసీసీ ప్రతినిధులు వెల్లడించారు.

International Cricket Council

టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న జట్లు ఈ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తాయని, ఆ తదుపరి స్థానాల్లో ఉన్న జట్ల మధ్య అర్హత మ్యాచ్‌లు జరగనున్నాయని ఐసీసీ తెలిపింది. భారత జట్టు గ్రూప్-బిలో చోటు దక్కించుకుంది. టోర్నీలో తొలి మ్యాచ్ డిపెండింగ్ ఛాంపియన్ వెస్టిండీస్-న్యూజిలాండ్ మధ్య జరగనుంది. భారత్ తన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

2000 సంవత్సరంలో మహ్మద్ కైఫ్ నాయకత్వంలో భారత్ తొలిసారి అండర్-19 ప్రపంచకప్ గెలిచింది. ఆ తర్వాత 2008లో విరాట్ కోహ్లీ, 2012లో ఉన్ముక్త్ చంద్ నేతృత్వంలో ట్రోఫీని ముద్దాడింది.

# కోహ్లీలో ఆసీస్ స్ఫూర్తి ఉంది



దిల్లీ: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ల ప్రశంసల జల్లు కొనసాగుతోంది. తాజాగా ఆ జట్టు మాజీ సారథి మైకెల్ క్లార్క్ కూడా కోహ్లీని పొగడ్తలతో ముంచెత్తాడు.

క్లార్క్ ఓ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కోహ్లీకి ఆస్ట్రేలియాలో పెద్ద సంఖ్యలోనే అభిమానులు ఉన్నారని, అతనిలో ఆసీస్ స్ఫూర్తి ఉందని తెలిపాడు. నిజం చెప్పాలంటే.. క్రికెట్ అంటే విరాట్‌కి ఎంతో ఇష్టం, కసి. ఆ కసితోనే అతడు మైదానంలో ప్రత్యర్థుల నుంచి విజయాలను అందుకోగలుగుతున్నాడు. మైదానంలో దూకుడుగా కనిపించే కోహ్లీ వెలుపల మాత్రం చాలా మంచి వ్యక్తి. ఈ ఏడాది ఆరంభంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య టెస్టు సిరీస్ సమయంలో కోహ్లీకి వ్యతిరేకంగా ఆసీస్ మీడియా ప్రత్యేక కథనాలు ప్రచురించింది. అయినప్పటికీ అతనికి మా దేశంలో ప్రత్యేక గౌరవం ఉందని నేను కచ్చితంగా చెప్పగలను అని క్లార్క్ అన్నాడు. విరాట్ నాయకత్వ లక్షణాలకు ముగ్ధుడైన ఆసీస్ ఆటగాడు మైకెల్ హస్సి.. విరాట్‌ను రికీ పాంటింగ్‌తో పోల్చిన సంగతి తెలిసిందే

# విద్యాశాఖ సంచాలకుని కార్యాలయం ముట్టడి 21న

కరీంనగర్ : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారంలో విద్యాశాఖ చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ.. ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం ముట్టడిలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్‌భవన్‌లో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు.

సమస్యలపై విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, గతంలోని ప్రభుత్వ మెమోను రద్దు చేసి జీఓ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత విద్యను చదువుకునే అవకాశాన్ని కల్పించాలని తెలిపారు.

2002 డీఎస్సీ స్పెషల్ విద్యా వాలంటీర్లకు మొదటి నియామకం తేదీ 3-3-2003గా ఉత్తర్వులివ్వాలని పేర్కొన్నారు. ముట్టడి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు సంఘాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బహుజన టీచర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడిముంజ శంకర్, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజయ్య తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెవెల్లి తిరుపతి, ఎల్.రవినాయక్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎం.మల్లిక్, వర్కింగ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యదర్శిగా చంద్రశేఖర్

హైదరాబాద్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులుగా పిట్ట చంద్రశేఖర్‌ను నియమిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల నాయకత్వాన్ని బలపరుస్తూ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సూచించారు.

# తండ్రికి సర్‌ప్రైజ్ ఇచ్చిన హార్దిక్ పాండ్య



కొలంబో : భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక మధ్య తొలి వన్డే ఈ నెల 20న జరగనుంది. వన్డే సిరీస్‌కి కాస్త విరామం దొరకడంతో లంకలో భారత ఆటగాళ్లు చక్కర్లు కొడుతూ సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సోదరుడు కృనాల్ పాండ్యతో కలిసి తన తండ్రికి సర్‌ప్రైజ్ ఇచ్చాడు.

అదేంటంటే.. హార్దిక్-కృనాల్‌తో కలిసి తండ్రి హిమాన్షు పాండ్యకి కారు కొనివ్వాలని అనుకున్నారు. ఇద్దరూ కలిసి తండ్రికి ఎలా సర్‌ప్రైజ్ ఇద్దామనుకున్నారో వరుసకి సోదరుడైన వైభవ్‌కి వివరించారు. ఆ తర్వాత వైభవ్.. హార్దిక్ తండ్రి హిమాన్షుని కార్ల షోరూంకి తీసుకెళ్లాడు. అప్పుడే హార్దిక్ లైవ్ వీడియో కాల్ ద్వారా లైన్‌లోకి వచ్చాడు. ఓ కారును ఎంపిక చేయమని తండ్రిని కోరగా ఎందుకు ఏమిటి అని ఆరా తీయకుండా అతను ఓ ఎరుపు రంగు కారు బాగుందని తెలిపాడు. వెంటనే షోరూం సిబ్బంది ఆ కారు యాజమాని మీరే అని తెలపడంతో హిమాన్షుకి అసలు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. షాక్‌కి గురైన ఆయన వీడియో కాల్‌లో ఉన్న హార్దిక్‌తో ఐ లవ్ యూ అన్నారు. ఆ సంతోషాన్ని చూసేందుకే హార్దిక్ వీడియో ద్వారా అందుబాటులోకి వచ్చాడు. ఈ సన్నివేశం మొత్తాన్ని హార్దిక్ తన ట్విటర్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. తండ్రి ముఖంలో ఇంత ఆనందం చూడటం ఎంతో సంతోషంగా ఉంది. మా కోసం ఆయన అన్ని సంతోషాలను వదులుకున్నారు. ఆయన ఇచ్చిన సపోర్టుతోనే ఇదంతా. అందుకే ఆయనకి ఒక చిన్న సర్‌ప్రైజ్ అని హార్దిక్ పేర్కొన్నాడు.

అరంగేట్ర టెస్టులో లంకపై హార్దిక్ అర్ధశతకం చేసిన పాండ్య మూడో టెస్టులో అద్భుత శతకం శతకం సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హార్దిక్-కృనాల్ సోదరులు ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# మహిళను మభ్యపెట్టి నగదు చోరీ

మెట్‌పల్లి : మెట్‌పల్లి ఆంధ్రాబ్యాంకులో ఓ మహిళ నుంచి సినీఫక్కీలో నగదు కాజేసిన సంఘటన జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరపేటకు చెందిన శ్రీరాం సమాఖ్య మహిళా మండలి సభ్యురాలైన శ్రీరాం కవిత వారి ఖాతాలో రూ.లక్ష జమ చేద్దామని ఆంధ్రాబ్యాంకుకు వచ్చింది. ఉదయం బ్యాంకు తెరవగానే జమ చేసేందుకు చేతిలో డబ్బులు పట్టుకుని క్యూలో నిలబడింది. కొద్దిసేపటికి వెనుక నుంచి ఇద్దరు అపరిచిత వ్యక్తులు వచ్చారు. డబ్బులు పట్టుకున్న మహిళను పలకరించి డబ్బులు సరిచేసుకోమని నమ్మబలికి, ఆమె చేతిలోని నగదును తీసుకుని లెక్కపెడుతుండగా, అదే సమయంలో మరో వ్యక్తి ఆమెను మాటల్లో పెట్టాడు.

ఇంతలో తొలుత డబ్బులు తీసుకున్న వ్యక్తి అందులో కొంత మొత్తాన్ని కాజేసి మిగతా డబ్బు ఆమెకు ఇచ్చాాఛు. డబ్బులను బ్యాంకులో కడుతుండగా లెక్కపెడితే రూ.18,500లు తక్కువ రావడంతో అసలు విషయం తెలిసింది. ఇద్దరు అపరిచితులు డబ్బును కాజేశారని తెలుసుకున్న బాధితురాలు లబోదిబోమంది. ఈ సంఘటనపై పోలీసులకు సమాచారం అందించారు.

బ్యాంకు మేనేజరు వివేకానంద సీసీ కెమేరాల దృశ్యాలను పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు మహిళను మభ్యపెట్టి డబ్బు కాజేసిన దృశ్యాలు కనిపించాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# అఖిలేశ్ యాదవ్ అరెస్టు



న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సమాజ్ వాదీ పార్టీ నాయకుడు ప్రదీప్ యాదవ్‌ను కలుసుకునేందుకు వెళ్తున్న ఆయనను ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వే వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆరయాలో జిల్లా పంచాయతీ ప్రెసిడెంట్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘర్షణల్లో ప్రదీప్ యాదవ్‌పై దాడి జరిగింది. నామినేషన్ కోసం తమ అభ్యర్థులతో పాటు కలెక్టరేట్‌లోకి సీనియర్ నేతలను అనుమతించక పోవడంపై సమాజ్ వాదీ కార్యకర్తలు ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు ఆ పార్టీకి చెందిన కొందరు నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

కార్యకర్తలను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీ చార్జి చేయాల్సి వచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్సీ రాజ్‌పాల్ కశ్యప్, ప్రదీప్ యాదవ్ సహా పలువురు నేతలు వరకు పోలీస్ కస్టడీలోనే ఉన్నట్టు సమాచారం. కాగా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమను అన్యాయంగా వేధింపులకు గురిచేశారని సమాజ్‌వాదీ నేతలు ఆరోపించారు.

# అతని బ్యాటింగ్ అంతా కలలా ఉంది



పల్లెకెలె:శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్ ను భారత జట్టు 3-0 తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. లంకేయులతో సిరీస్ లో భారత జట్టు సమష్టిగా రాణించి విదేశాల్లో తొలిసారి మూడు టెస్టుల సిరీస్ ను సాధించిన ఘనతను సొంతం చేసుకుంది. ఈ తరహాలో సిరీస్ ను కైవసం చేసుకోవడంపై జట్టు ప్రధాన కోచ్ రవిశాస్త్రి హర్షం వ్యక్తం చేస్తున్నాడు. ఇక్కడ జట్టులోని పలువురి ఆటగాళ్ల ప్రదర్శనను రవిశాస్త్రి ప్రస్తావించాడు. ప్రధానంగా మిడిల్ ఆర్డర్ ఆటగాడు చటేశ్వర పుజారాను రవిశాస్త్రి ప్రశంసించాడు. 'గత కొన్నేళ్లుగా పుజారా అద్భుతంగా ఆడుతున్నాడు. నాణ్యతతో కూడిన అతని నిలకడ, ఆటపై పట్టు నిజంగా అమోఘం. అతని బ్యాటింగ్ అంతా ఒక కలలా సాగుతుంది. ఏదొక జోన్ కు ఆడుతున్న సమయంలో టార్గెట్లను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్న విధంగా పుజారా బ్యాటింగ్ ఉంది. అత్యంత నైపుణ్యమున్న ఆటగాడు పుజారా'అని రవిశాస్త్రి ప్రశంసలలతో ముంచెత్తాడు.

అంతకుముందు కెప్టెన్ కోహ్లి సైతం పుజారాను కొనియాడుతూ.. కేవలం ఒక ఫార్మాట్ లో మాత్రమే ఆడుతున్న అతనునిలకడైన ప్రదర్శన కొనసాగిస్తూ భారత జట్టు విజయాల్లో భాగస్వామ్యం కావడం నిజంగా అభినందనీయమన్నాడు. ప్రస్తుతం టెస్టు జట్టులో ఇద్దరు అసాధారణ మిడిల్ ఆర్డర్ ఆటగాళ్లు ఉన్నారంటూ పుజారా, రహానేలను కోహ్లి ఇక్కడ ఉదాహరించాడు. అయితే టెస్టులకే అంకితమైన పుజారాకే ఎక్కువ క్రెడిట్ దక్కుతుందని కోహ్లి అభిప్రాయపడ్డాడు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com